సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 8 మార్చి 2025 14 పేజీలు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటిన జిల్లా నాయకులు
- ప్రత్యక్ష రాజకీయాలపై ఆసక్తి
- ప్రత్యామ్నాయ శక్తులుగా ఎదిగేనా..
- జిల్లాలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికేనా.. ?

# కరీంనగర్‌కు కొత్త నేతలు







**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రాజకీయాల్లోకి కొత్త నాయకులు వచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త తరం నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధం అయ్యారు. ఇప్పటి వరకు కరీంనగర్ రాజకీయాలు అంటే కేవలం ఆ ఇద్దరు నేతలు మాత్రమే అనే పరిస్థితికి చరమగీతం పాడేందుకు కొత్త నాయకులు రంగంలోకి దిగారు. నగరానికి నాయకత్వం కావాలంటే ఏ పార్టీ అయినా ఆ నేతల వైపే చూడడం తప్ప కొత్త వారు వచ్చే అవకాశం లేదు అన్న పరిస్థితి నుండి ప్రత్యామ్నాయ శక్తులుగా సిద్ధం అవుతున్నారు. వారు ఎవరో కాదు ఒకరు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మరొకరు ప్రసన్న హరికృష్ణ. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ మొదటి సారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు. మొదటి సారి ఎన్నికల్లో పోటీ చేసిన వీరు తమదైన శైలిలో సత్తా చాటారు. ఇద్దరు విద్యవంతులై ఉండడం...విద్యకు సంబంధించిన వృత్తిలో కొనసాగుతూ వున్నారు. నరేందర్ రెడ్డి ఆల్ఫోర్స్ విద్యా సంస్థలను ఏర్పాటు చేసి విద్యా రంగంలో కొనసాగుతున్నారు. ప్రసన్న హరికృష్ణ ప్రభుత్వ విద్యసంస్థలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ ఉన్నారు. ఇలా విద్యారంగంలో ఉన్న వీరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. తొలి ప్రయత్నంలోనే సత్తా చాటి కరీంనగర్ జిల్లాలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికారు.ఇక ముందు కూడా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతామని ప్రకటించారు. కరీంనగర్‌లో చాలా మంది నాయకులు ఉన్న ఎంపీగా (మిగతా 2లో)

## ఉమ్మడి జిల్లాలో పలువురు

# ఐపీఎస్‌ల బదిలీలు

- కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం
- రామగుండం సీపీగా అంబర్ కిషోర్‌ఝా
- సిరిసిల్ల ఎస్పీగా గిటే మహేష్ బాబా సాహెబ్ నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు పోలీసు అధికారుల స్థానచలనం జరిగింది.కరీంనగర్ సీపీగా అభిషేక్ మోహంతి స్థానంలో ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న గౌస్ ఆలం,రామగుండం సీపీ శ్రీనివాస్ స్థానంలో వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను,రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ స్థానంలో గిటే మహేష్ బాబా సాహెబ్‌లు నియమితులయ్యారు. కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి పదోన్నతి పొందిన ప్పటికీ ఆయనను ఇక్కడే యథావిధిగా ఇక్కడే కొనసాగించే అవకాశాలు ఉంటాయన్న (మిగతా 2లో)



రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



సిరిసిల్ల ఎస్పీ గిటే మహేష్ బాబా సాహెబ్

# సీఎం గారు.... ఇదేం పాలన?

- పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేంది?
- ఉద్యోగులకు డీఏలివ్వరు....ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచరా?
- డ్రైవర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లకు 25 శాతానికిపైగా వేతనాలు తగ్గించడం దుర్మార్గం?
- తక్షణమే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలను పెంచండి
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు... మున్సిపల్ డ్రైవర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లకు చెల్లిస్తున్న వేతనాలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గం అని కేంద్ర హెూం శాఖ (మిగతా 2లో)



# ఎల్ఆర్ఎస్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



**సూర్య జగిత్యాల**

ఎల్ఆర్ఎస్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఎంపీడీవో, ఎంపీవోలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, ఎంపీడీవో, ఎంపీఓ, సబ్ రిజిస్టర్ అధికారులు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండల వారిగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎన్ని దరఖాస్తులు చేస్తారు మండల వారిగా ఆరా తీశారు. కచ్చితంగా ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల లబ్ధిదారులు క్రమబద్దీకరణ పూర్తి చేయాలని (మిగతా 2లో)



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 8 మార్చి 2025



## మేం గెలవకపోయినా ప్రజల మధ్యలో ఉంటూ వాళ్లకు అండగా ఉన్నాం

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా విచక్షణ కోల్పోయి కేటీఆర్ మెప్పు కోసం కేకేపై కారు కూతలు కూస్తారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను చెప్పడానికి కేటీఆర్‌ను కలిసా,జిల్లా ఉద్యమ సమయంలో కేటీఆర్‌ను కలిసి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించాను, తంగళ్ళపల్లి మండలంలోని కొన్ని గ్రామాలను మున్సిపల్ చేస్తారంటే కల్పవద్దని కేటీఆర్‌ను కలిసి వినపత్రం అందజేశాను.ప్రజా ప్రయోజనాల కోసం కలిసిన తప్ప సొంత ప్రయోజనాలకు కలవలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో నేను జై తెలంగాణ అంటే నువ్వు చిన్నపిల్లాడిగా రోడ్డుపై తిరుగుతున్నావు.ప్రజలను హాస్పిటల్లో చేర్పించినట్లు నటించి డాక్టర్ల దగ్గర కమిషన్ తీసుకున్నావు, అగ్రికల్చర్ కాలేజీలో భూములు కోల్పోయిన 12 కుటుంబాలకు న్యాయం జరగలేదు కానీ నీ భార్య పేరు మీద సర్వే నెంబర్ 633లో 1.27 గుంటల భూమి పట్టా పొందిన ముచ్చట వాస్తవం కాదా,అక్రమ మైనింగ్ ద్వారా క్రషర్ నడిపి పక్క పొలాల రైతులు ఇబ్బంది పెట్టింది నువ్వు కాదా,ప్రగతి భవన్ ను ఊరికి దూరంగా కట్టి దావతులకు అడ్డాగా మార్చినవ్,గత అధికార మదాన్ని ఇప్పుడు చూపిస్తే ఊరుకోం,మీ నాయకుడు మీకు ఇదే నేర్పిస్తున్నాడా,మీ నాయకులు మా ఇళ్ళ చుట్టూ ప్రదక్షిణ చేస్తూ మా అక్రమాలు బయట పెట్టొద్దంటూ బతిమిలాడుతున్నారని, ఇప్పుడు రైతుల గురించి మాట్లాడుతున్నావ్ కానీ నేరెళ్ల దళితులను పోలీసులతో కొట్టించింది మీ కేటీఆర్ కాదా అని ప్రశ్నించారు.ఈ పాత్రికేయ సమావేశంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మునిగల రాజు, శ్రీనివాస్ రెడ్డి,ఆరెపల్లి బాలు,పొన్నాల పరశురాములు,కృష్ణారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, జూపెల్లి రాజేశ్వరరావు, గుగ్గిళ్ళ అభినయ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన అన్నదాతలు...

### - కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై నిరసన - నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన

**సూర్య గంభీరావుపేట**



నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని సాగునీటి కోసం అన్నదాతలు రోడ్డెక్కారు. సింగసముద్రం నాలా పెద్ద కాలువ ఆయకట్టుకు ఎగువ మానేరు నీళ్లు విడుదల చేయాలని పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు శుక్రవారం డిమాండ్ చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి రైతులు రాస్తారోకో



నిర్వహించారు. సాగునీటి కోసం రైతులు చేస్తున్న ధర్నాకు బిజెపి నాయకులు మద్దతు పలికారు. అనంతరం రైతులు మాట్లాడుతూ సింగసముద్రం నాలా పెద్ద కాలువ ఆయకట్టుకు దాదాపు పది వేల ఎకరాలు ఉందని, కనీసం 100 ఎకరాలకు కూడా సాగునీళ్లు అందడం లేదని నీళ్లు లేక చిరు పొట్ట దశలో ఉన్న పొలాలు ఎండిపోతున్నాయని అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల పెట్టుబడి పెట్టి పంటను సాగు చేస్తే సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని ఏగువ మానేరు జలాశయం లో నీరు పుష్కలంగా ఉన్న అధికారులు నీటిని ఎందుకు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సాగు నీటినీ వెంటనే విడుదల చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సంఘటన స్థలానికి ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బందితో చేరుకుని రైతులకు నచ్చ చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు ప్రసాద్ రెడ్డి, దేవసాని కృష్ణ, పత్తి స్వామి రాజ్, రైతులు చిట్టంపల్లి రాజు, టేకుమళ్ళ గంధపు రాజు, వేషాల రామచంద్రం, వేశాల రమేష్, చిట్టంపల్లి అంజయ్య, అడువయ్య, చిట్టెంపల్లి స్వామి, బాలయ్య, దేవయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలి

### - ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు

**సూర్య ముస్తాబాద్**



నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు చెల్లించాలని శుక్రవారం ముస్తాబాద్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులతో కలిసి సీఐటీయూ నాయకులు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిట్నేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పంచాయతీల్లో పనిచేసే మిగితా సిబ్బంది నెలసరి వేతనాలు తీసుకుని హాయిగా జీవనం కొనసాగిస్తుండగా పారిశుధ్య కార్మికులకు మాత్రం వేతనాలు లేవంటూ చేతులెత్తేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కార్మికుల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గ్రామపంచాయితి కార్మికులు మాట్లాడుతూ.. వేతనాలు రాక పంచాయతీ కార్మికుల కుటుంబాలు పస్తులుంటున్నాయని అన్నారు. సకాలంలో వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం ఉంద న్నారు.నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు రాకవారి కుటుంబాలు పస్తులుంటు న్నాయని ఆవేదన వ్యక్తం చేశాయి. రోజూ గ్రామాల్లో సేవలంది స్తున్న కార్మికులకే వేతనాలు ఇవ్వలేని ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒకటేనన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి సకాలంలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్, స్వరూప, గణేష్, బిక్షపతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**సూర్య తంగళ్లపల్లి**

జిల్లెల్ల గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ వ్యతిరేక కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంగళ్ళపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి.రామ్మోహన్,ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ హాజరై విద్యార్థులకు ర్యాగింగ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి



వివరించారు.విద్యార్థులు ఇటు వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా శిక్షించడం జరుగు తుందని తెలిపారు.అలాగే షీ టీం అధికారిని విద్యార్థులకు వారి రక్షణలో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిం చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. శ్రీదేవి,విద్యార్థి విభాగ అధికారి డాక్టర్ సిహెచ్ రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతపల్లిలో టీబీ ముక్త్ అధికారుల పరిశీలన

**సూర్య బోయినపల్లి**



టీబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల బృందం అనంతపల్లి గ్రామాన్ని సందర్శించి టీబికి సంబంధించిన రికార్డ్స్, రిపోర్ట్సను పరిశీలించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఇక్కడ టీబీ వ్యాధిగ్రస్తులు లేకపోవడం, పరీక్షలకు పంపించిన తెమడ శాంపుల్స్ అన్ని నెగటివ్ రావడం జరిగిందని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల నివారణ పురోగతిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, బోయిన్పల్లి వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, జిల్లా టీబీ కోఆర్డినేటర్ బిగేందర్ సూపర్వైజర్ శశి కుమార్, కార్యదర్శి అనిల్, ఎస్ టి ఎస్ గంగాధర్, ఏఎన్ఎం సరిత,ఆశ వర్కర్ లత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం...

**సూర్య గంభీరావుపేట**





అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వారు మాట్లాడుతూ మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కి రెడ్డి, సంతోష్ రెడ్డి, చేపూరి కిషన్, పంతులు వారి పద్మజ, చాత్ర బోయిన దేవరాజ్, లయన్స్ క్లబ్ సభ్యులు దోమకొండ ఎల్లం నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## చేతికొచ్చే పంటలు... పశువుల పాలు...

### - ఉష్ణోగ్రత పెరిగి అడుగంటిన భూగర్భ జలాలు

**సూర్య బోయినపల్లి**





తలపున గోదారి మన బతుకు ఎడారి అన్న పాట అచ్చం రైతులకు వర్తిస్తుంది తలపున నారాయణపూర్ చెరువు శ్రీ రాజరాజేశ్వర జలాశయంలు ఉన్న బోయినపల్లి మండలం తడగొండలో కొన్ని పొలాలు వీరు లేక ఎడారిల తలపిస్తున్నాయి. నారాయణపూర్ చెరువు నుండి ఇతర మండలాలకు సైతం నీరు వెళ్తున్నాయి. నారాయణ పూర్ చెరువు నుండి బోయిన్పల్లికి వచ్చే కాలువ ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో నారాయణపూర్ నుండి తడగొండ చెరువు నుండి బోయినపల్లి చెరువులోకి D4 కాలువ ద్వారా నీరు వచ్చినప్పుడు పొలాలు పచ్చగా ఉండేవని ప్రస్తుతం నీళ్లు రాకపోవడంతో తడగొండలో పొట్టకు వచ్చిన పొలాలు ఎండిపోవడంతో గోర్లకు పశువులకు మేతగా మారుతున్నాయి. ఇప్పటికైనా నీళ్లు వదిలితే కొద్ది పంట అయిన రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఎండిపోయిన పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్

**సూర్య బోయినపల్లి**

మండలంలోని అనంతపల్లి గ్రామములో గత నెల 26/02/2025 రోజున అనారోగ్యంతో మరణించిన గంగాధర ఆశయ్య కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మిర్యాలా శరత్ చంద్రా రెడ్డి,మేడారం రమణ,గయిశెట్టి హరీష్,ప్రశాంత్, మహేందర్,జాగిరి రమేష్,నాయిని రాజు,జాగిరి హరీష్,నెల్లి సుమన్, కుందనపల్లి తిరుపతి రెడ్డి,అలువాలా శ్రీనివాస్ తదితరులు గంగాధర ఆశయ్య కుటుంబ సభ్యులు అయినా గంగాధర రాజయ్య, కమలాకర్‌లకు నగదు 6,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కుటుంబ సభ్యులు హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలియజేశారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

శనివారం 8 మార్చి 2025



# ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య, జగిత్యాల**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు 100 శాతం చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వైద్య అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జన ఔషధి దినోత్సవం జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఆయా మండల వారిగా సబ్ సెంటర్ పిహెచ్ సెంటర్ల ప్రసవల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణీ స్త్రీలకు ఫస్ట్, సెకండ్ ఎ న్ సి సబ్




సెంటర్ లోనే అందించాలని డెలివరీకి సిద్ధంగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయనే క్షేత్రస్థాయిలో ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వైద్య అధికారులకు తెలిపారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీసెస్ ఉన్న వారిని మార్చి నెల ఆఖరి వరకు పూర్తిగా గుర్తించి వైద్యం అందించాలని, షుగర్ పేషెంట్లను మానేటరింగ్ చేసి వారికి కావాల్సిన వైద్యం, మందులు అందించాలని అన్నారు. టీబి పరీక్షలకు సంబంధించి ప్రణాళిక ప్రకారం చేసుకోవాలని అన్నారు. రానున్న వేసవికాలం నేపథ్యంలో అన్ని సబ్ సెంటర్ పిహెచ్ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్, ద్రావణాలు అందుబాటులో ఉంచుకోవాలని ఉపాధి హామీ పనులను ఇతర రతర పనులకు వెళ్లి వారికి ఉదయం పూట వెళ్లాలని అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో, డిఎంహెచ్ ప్రమోద్, డిప్యూటీ డిఎంహెచ్వో, శ్రీనివాస్, జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి, ఆర్ ఎం ఓ, డాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులపై జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా సముదాయాల కార్యాలయంలో శుక్రవారం వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మానవుల ఆరోగ్యంపై పడే దుష్ప్రభావాలను నివారించడానికి అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల లో ఎండలు బాగా ముదిరి వాతావరణంలో మార్పుల వల్ల మానవులపై తీవ్ర ప్రభావం చూపెడుతుందని అందువల్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. లేనిచో వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. తర్వాత జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి



ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రజలు వడదెబ్బకు గురికాకుండా చూడాలని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఇంజనీర్తో మాట్లాడుతూ లీకేజీ లేకుండా కలుషితం కాకుండా చూడాలని రిపేర్లు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారితో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు నీటి సదుపాయం కల్పించాలని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వారిని మధ్యాహ్నం వేళల్లో పని చేయించకుండా ఉదయము సాయంకాలం వేళల్లో మాత్రమే పని చేయించుకోవాలని సూచించారు. మునిసిపల్ కమిషనర్లకు అన్ని వార్డులలో ఎండాకాలం దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పాటించవలసిన సూత్రాల గురించి తెలియజేస్తూ అన్నిచోట్ల ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సమియుద్దిన్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ ఏ శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా ఆఫీసర్లు పాల్గొన్నారు.

## దాము ఆశయ సాధనకు కృషి చేస్తాం

**- డాక్టర్ రఘు**

**సూర్య, మెట్‌పల్లి**



మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు తుమ్మల వెంకట రమణ రెడ్డి దాము ఆశయాలను ఆచరణలో పెట్టి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని బిజెపి కోరుట్ల నియోజకవర్గ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. దాము జయంతి సందర్భంగా పట్టణంలోని దాము నివాసం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాము ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, గుంటుక సదాశివ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఇల్లెందుల కృష్ణమాచారి, గడ్డం రాజిరెడ్డి, అంబల్ల జగన్, ఆర్నే గణేష్, కొంత్లేపు శ్రీనివాస్, కలాల రాజిరెడ్డి, సుతారి లింగారెడ్డి, తోకల సత్యనారాయణ, వేముల రవీందర్, శ్రీకర్ గౌడ్, గుంటుక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య, జగిత్యాల**



పిఆర్టియు జగిత్యాల జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పుజగిరి జమున రాణి, రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరంలో పదవి విరమణ చెందుతున్న శశికళ స్కూల్ అసిస్టెంట్ సోషల్ జడ్పీహెచ్ఎస్ మోతె, జయప్రద స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జడ్పీహెచ్ఎస్ మెట్పల్లి (బాయ్స్)లని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వసంత, అనిత, చందన, రాష్ట్ర కార్యదర్శి అనూజా, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, మండల అధ్యక్షులు విద్య దేవి, కార్యదర్శి పద్మ, సునీత, సరోజన, తరంగిణి, నాగరాణి, సుజాత, శ్రీలత, రచన, రజని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వంతరి దేవాలయంలో కుంకుమార్చన

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమము 36 మాతలతో అలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు అధ్వర్యములో అంగరంగ వైభవంగా జరిగింది. మహిళా దినోత్సవం సంధర్భంగా మాజి మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రములో ఫౌండర్ వడ్లగట్ల రాజన్న,



అధ్యక్షులు పొలెపు శంకర్, కోశాధి కారి వడ్లగట్ల స్వాతి, ప్రధాన కార్య దర్శి వడ్లగట్ల శంకర్, ఆర్గనైజ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్తలు వొడ్నాల లత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో ఈనెల 10 నుండి 22 వరకు జరుగు బ్రహ్మోత్సవాలు (జాతర) ఏర్పాట్లను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. దేవస్థానం లోపల, బయట క్యూలైన్స్, నూతనంగా బ్రాహ్మణ సంఘ భవనం ప్రక్కన గల శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారి స్థలములో స్వామి వారి కళ్యాణ వేదిక ఏర్పాట్లు, బ్రహ్మపుష్కరిణి (కోనేరు), వాహన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, డిఎస్పి రఘుచందర్, సీఐ రాంనర్సింహా రెడ్డి, ఎస్ఐలు ఉదయ్ కుమార్, ఉమాసాగర్, దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోలేరమ్మకు కుంకుమ పూజ

**సూర్య, మెట్‌పల్లి**



గ్రామ దేవత పోలేరమ్మకు పట్టణ విశ్వ బ్రాహ్మణ మహిళ కమిటీ సభ్యులు శుక్రవారం ఆలయ పూజారి రామకృష్ణ ఆచార్యుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం మహిళలు గ్రామ దేవతకు మొక్కులు చెల్లించుకొని గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగల రమ్య, కోటగిరి లావణ్య, గాలిపెల్లి దివ్యవాణి, ఉప్పుల రూప, కత్రోజు లత, కదార్ల లావణ్య, తునికి వైష్ణవి, ముమ్మడి కళ్యాణి, సజ్జనపు లక్ష్మి, తిప్పవరపు అరుణ, తిప్పవరపు రజిత, విశ్వబ్రాహ్మణ మహిళ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియారిటీ ఉద్యోగుల జాబితా సవరణ చేయాలి

**- జెడ్పీ సీఈవోకు పంచాయతీరాజ్ ఉద్యోగుల వినతి**

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లా జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డిని శుక్రవారం పంచాయతీ రాజ్ ఉద్యోగులు కలిసి వినతి పత్రం అందజేశారు. పంచాయితీ రాజ్ శాఖలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్, టైపిస్టుల సీనియార్టీ జాబితాలో కొత్తగా వచ్చిన వీఆర్వో, వీఆర్ఏలను చేర్చుట వలన గతంలో సీనియర్‌గా వున్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, సీనియారిటీ ఉద్యోగుల జాబితా సవరణ చేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని జెడ్పీ సీఈఓను వినతి పత్రంలో కోరారు.

## భగీరథ నీళ్లు బాగా లేవు

**సూర్య, కోరుట్ల టౌన్**



మిషన్ భగీరథ నీళ్లను చూస్తే కనీసం పశువులు గాని, ఏ జీవి కూడా తాగని నీళ్లను ప్రజలకు ఇస్తున్నారన్నారని, తాగడానికి బాగుగ లేవని వాటిని ప్రజలు తాగితే రోగాల బారిన పడతారని మాజీ కౌన్సిలర్ బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్ అన్నారు. పట్టణంలో గత నాలుగు రోజులుగా మంచి నీరు లేక ప్రజలు నన అవస్థలు పడుతున్నారని, ఈ భగీరథ నీళ్లను ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడుతున్నారన్నారు. వెంటనే ప్రజలకు ఎండ కాలంలో ఎలాంటి నీటి ఇబ్బంది లేకుండా కోరుట్ల పట్టణంలోని వాగు నుండి నీటి సరఫరా చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**సూర్య, ధర్మపురి**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని రాయపట్నం గోదావరి నదిలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. మృతుని వయస్సు సుమారు 35-40 సంవత్సరాల మధ్య ఉండవచ్చునన్నారు. ఇట్టి వ్యక్తి వివరాలు తెలిసినవారు 8712656824 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం

- అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం...
- ఇల్లు ఇవ్వకుండా మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది
- ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నాం
- త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ నిర్మాణాలకు మంజూరు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**సూర్య ఎలిగేడు**

పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలో శుక్రవారం నూతన ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మొదటి విడుతగా ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం జరిగిందని, త్వరలోనే పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గానికి 14 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేదలకు ఇండ్లను, అలాగే వివిధ సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు



మంజూరి కోసం కానీ, బిల్లుల కోసం కానీ దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికి కూడా నయాపైసా ఇవ్వవద్దని ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారుల పట్ల పూర్తి పారదర్శకంగా, అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తరగు పేరిట ఒక క్వింటాలుకు 8 నుంచి 12 కిలోలు కట్ చేసి రైతన్నలను నిలువుదోపిడీ చేశారని కానీ మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను శాసనసభ్యులు ఎన్నికైన తరువాత నుంచి రైతన్నల పంటలో గింజ తరుగు లేకుండా చేసి రైతన్నలకు లాభం చేకూరుస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎమ్మార్వో, ఎంపీవో, అధికారులు కాంగ్రెస్ నాయకులు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యల సంతోష్ రావు, జూలపల్లి మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్, పుల్లూరి వేణుగోపాల్ రావు, లోక జలపతి రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి, దారబోయిన నర్సింగ్ యాదవ్, కొమ్ము పోచలు, హర్షణపల్లి వెంకటేశ్వర్ రావు, అమ్ముల రాజమల్లు, మెతుకు కాంతయ్య, దుగ్యల రామ్ చందర్ రావు, పొట్యాల శంకర్, సిరికొండ కొమురయ్య, గంగిపెల్లి చొక్కయ్య, రాజరామ్ రెడ్డి, అనంత రెడ్డి, హనుమంత్ రెడ్డి, కుమార్, సంజీవ్, స్వామి, ఈర్ల స్వామి, కనుకుంట్ల అంజి, లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సఖీ కేంద్రం భవనం ప్రారంభించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లిలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విస్తృతంగా పర్యటించారు. పట్టణంలో నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సఖి కేంద్రం భవనాన్ని, సమీపంలో ఉన్న బాలుర అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, బండారికుంటలోని మానసిక దివ్యాంగుల కేంద్రాన్ని, జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని, ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో సఖీ కేంద్ర భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను



పరిశీలించారు. పెద్దపల్లిలోని బండారి కుంటలో ఉన్న మానసిక దివ్యాంగుల కేంద్రంలో వారికి అవసరమైన వసతులు కల్పించాలని, ప్రభుత్వం తరపు నుంచి అందించే సహాయంపై నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరు, పరీక్ష హాల్లోకి విద్యార్థులను అనుమతించే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లిలోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవనాన్ని కూల్చివేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత ఆసుపత్రిలోని రోగులను నూతనంగా నిర్మించిన 42 పడకల ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రులకు పేషెంట్లను తరలించడం జరిగిందని, పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ఆహారం రోగులకు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలు సిస్టంలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రవీందర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దాడి ఆరోపణలు అవాస్తవం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణం కమాన్ వాడకు చెందిన కుక్క అశోక్‌పై తాను దాడి చేసినట్లు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని అదే ప్రాంతానికి చెందిన కుక్క విక్రమ్ అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన భూమిలో మాకు రావాల్సిన వాటాలపై అనేకసార్లు పంచాయితీలు జరిగాయని పేర్కొన్నారు. పెద్దపల్లి కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా విలువైన భూమిలో 18 మంది వాటాదారులుంటే, కేవలం ముగ్గురికి చెక్కుల ఇచ్చాడని తెలిపారు. చెక్కులు చెల్లకపోవడంతో డబ్బుల విషయం అడిగినందుకు అశోక్, అతని సోదరుడు రాంచందర్ నాపై గొడవకు దిగారని తెలిపాడు. అశోక్ సోదరులతో తమకు ప్రాణహాని ఉందని వారిపై చర్యలు తీసుకుని మమ్మల్ని రక్షించాలని వేడుకున్నాడు. ఈ సమావేశంలో కుక్క మల్లేష్, రవి, కుక్క శంకర్, కుక్క నాగేందర్, కుక్క కమల, కుక్క సునీత, కుక్క అనసూర్య, కుక్క స్వప్న, పాల్గొన్నారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను శుక్రవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను త్వరితగతన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్‌ను ఆదేశిం చారు. బ్రిడ్జి నిర్మాణంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని రైల్వే అధికారులకు ఫోన్ లో మాట్లాడి వివరించారు. ప్రజలకు ప్రయాణంలో ఇబ్బందులు కలగకుండా సమయ పాలనకు కట్టుబడి ఉండాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సజ్జద్, బాలసాని సతీష్ గౌడ్, కొండి సతీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



ఎన్టీపీసీకి చెందిన నిరుపేద అమ్మాయి కరుణ వివాహం మార్చి 12న జరగనుంది ఆర్థిక ఇబ్బందులతో వివాహ ఖర్చులు భరించలేకపోతున్న ఆ కుటుంబానికి అభయ చారిటబుల్ ట్రస్ట్ సాయం అందించింది శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో మొత్తం 15 వేలు ఆర్థిక సహాయం అందించగా, పెద్దపల్లి నివాసి అనిల్ చారి 10 వేలు వెల్ది కవిత-అనంత రాములు 5 విరాళం అందజేశారు ఈ సేవా కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు అయిత శివకుమార్, గోలివాడ చంద్రకళ, అనంత రాములు పాల్గొన్నారు ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు ఎంత చిన్న సహాయమైనా ఆ కుటుంబానికి పెద్ద బలంగా మారుతుంది అని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నేనే తీసుకుంటా

- విప్, ఎమ్మెల్యే అడ్లూరి
- పైలెట్ ప్రాజెక్టుగా బంజేరుపల్లి తండా (బి)ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

**సూర్య ధర్మారం**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇచ్చే బాధ్యత స్వయంగా నేనే తీసుకుంటానని ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు శుక్రవారం నాడు ధర్మారం మండలం బంజేరు పల్లి తండా (బి) గ్రామంలో ఇటీవల మంజూ రైనా ఇందిరమ్మ ఇండ్లకు అయన భూమి పూజ చేశారు అనంతరం అయన మాట్లాడు తూ బంజేరుపల్లి



తండా-బిలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సంధర్బంగా లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న భంజేరుపల్లి తండ గ్రామంలో ఈ రోజు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించడం జరిగిందనీ, ఇండ్ల నిర్మాణం విషయంలో ఎక్కడా కూడా అవినీతికి తావు లేకుండా విడతల వారీగా డబ్బులను నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇళ్ల నిర్మాణానికి నీటి వసతి లేదని లబ్ది దారులు బోర్ వెల్ అవసరం ఉందని నా దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే నా ఏ సీ డిపి నిధుల నుండి ఒక బోర్వెల్లు మంజూరు చేసి రెండు రోజుల్లో బోర్ వెల్ వేయించడం జరుగుతుందని అయన హామీ ఇచ్చారు. 2 లక్షల రూపాయల రుణమాఫీ కానీ రైతులకు వారికి కూడా రుణమాఫీ చేసి తీరుతామని, సన్న వడ్ల కు బోనస్ కూడా రైతుల ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రూపుల నాయక్, నాయకులు కొత్త నర్సిహులు, గంగరెడ్డి, ఎదుల్ల అంజయ్య, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి తక్కల్లపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## - గురువారం రోజున మహా అన్నదానం - శుక్రవారం రథోత్సవం, జాతర

**సూర్య - కథలాపూర్**

కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ ఆండాళ్ సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు తక్కల్లపల్లి గ్రామంలో నేటి నుండి ప్రారంభమవుతాయని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ పాయికారి మురళి తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ చిలుకమర్రి సత్యనారాయణ చార్యులు, యాజ్ఞికులు బ్రహ్మ శ్రీ పతికి రాజశేఖర చార్య, బ్రహ్మ శ్రీ తాత్వాది కృష్ణ శర్మ, చిలకమర్రి ఆనంద బాబు ల ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయని పేర్కొన్నారు. నేడు మధ్యాహ్నం పుణ్యహచనం, అంకురారోపణం, గరుడ కళ్యాణం,సాయంత్రం గోధూళి సుమూ ర్తమున స్వామి వారి కళ్యాణోత్సవం, ఆదివారం ఉదయం సుప్రభాత సేవ,అభిషేకం, హెూమం, అష్టబలి, తీర్థప్రసాద వినియోగం,సోమవారం సుప్రభాత



సేవ, నిత్య అర్చన,హెూమం,నివేదన, బలిప్రదానం,హారతి, నిత్య హెూమం, చంద్ర ప్రభ సేవ,మంగళవారం సుప్ర బాత సేవ, నిత్య అర్చన, హెూమం, నివేదన, బలి ప్రదానం, హారతి, కుంకుమ పూజ, హనుమాన్ వాహన సేవ, బుడవారం సుప్రబాత సేవ,సత్యనారాయణ వ్రతం, నిత్య హెూమం, గజ వాహన సేవలో స్వామి వారి గ్రామ పర్యటన, గురువారం సుప్రభాత సేవ, నిత్య అర్చన, నిత్య హెూమం,నివేదన ఉదయం 10 గంటల నుండి మహా అన్నదాన కర్యక్రమం,సాయంత్రం డోలోత్సవం, వసంతోత్సవం,అనంతరం బంతులాట, తదుపరి హెచ్చరికలు, రాత్రి రథహెూమం,శుక్రవారం ఉదయత్ పూర్వం స్వామీవారి రథ రోహనం, కొబ్బరి కాయలు కొట్టుట, స్వామి వారి రథ ఊరేగింపు, రథోత్సవం అనంతరం అభిషేకాలు వారి ఆలయ ప్రవేశం తిరుమంజనం, పూర్ణ హూతి చక్ర తీర్థం శనివారం నాగవల్లి దేవాతో ద్వాసన ,ద్వాజవరోహన, బలి ప్రదానం, గ్రామ బలి, సప్త వర్ణాలు,రూత్విక్ సన్మానం, ఏకాంత సేవ తో ఉత్సవ పరిసమాప్తి అవుతుందని తెలిపారు.ఈ ఉత్సవాల్లో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి పాత్రులు కాగలరని కోరుతూ ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాల(జాతర)కు రావలసిందిగా అడ్లూరికి ఆహ్వానం

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల పది నుండి 22 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలు (జాతర) కు రావలసిందిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను దేవస్థాన అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్ లక్ష్మణ్ కుమార్ ను శుక్రవారం ధర్మపురిలోనీ వారి క్యాంపు కార్యాలయంలో కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికతో పాటు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వీరి వెంట వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, సీనియర్ అసిస్టెంట్ అలవాల శ్రీనివాస్ లు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి అవమానం

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని నాగునూరు గ్రామంలో గల భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఘోర అవమానం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానిం చారు. శుక్రవారం ఉదయం గమనించిన కాలనీవాసులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు చెప్పుల దండ వేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించా లని ఎమ్మార్పీ ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. కాగా నలుగురు అనుమానితులను సారంగాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారం, ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సతీష్, జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యు లు దూమల రాజకుమార్, ధర్మ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా నాయకులు దూడ తిరుపతి పలువురు సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి ఘోరంగా అవమాని0చిన వారిపై వెంటనే దేశద్రోహం కేసు పెట్టడంతో పాటు పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారి డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ ను అవమానించిన వ్యక్తిని శిక్షించాలి

**సూర్య పెగడపల్లి**



జిల్లాలోని సారంగపూర్ మండలం లోని నగునూర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమాన పరిచినందుకుగాను, నిరసనగా శుక్రవారం మండలం కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జి లతో నిరసన తెలియజేసి నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి లక్ష్మీరాజాం,ఇరుగురాల భూమేష్,దీకొండ మహేందర్,బాలే అంజయ్య,కొత్తూరి బాబు,మోదుంపెల్లి అంజయ్య,శనిగరపు ప్రవీణ్,బోమ్మేన ఆటో స్వామి,బొమ్మేన వినోద్, తడగొండ అంజయ్య,సుంకేప్రకాష్,దూల దుబ్బయ్య,ఆరెల్లి నారాయణ,లింగాల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

**సూర్య సారంగాపూర్**




రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ మండల అధ్యక్షుడు పులి మల్లేష్ డిమాండ్ చేశారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పులి మల్లేష్ ఆధ్వర్యంలో సారంగాపుర్ ఎంపీడీవో చౌడరాపు గంగాధర్ కు వినతి పత్రం సమర్పించారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా కార్మికుల వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు. ఎస్టీఓ లో నిలిచిపోయిన వేతనాల బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. పంచాయతీల బ్యాంకాతల ఫ్రీజు ఎత్తివేయాలని కార్మికులకు తక్షణమే వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవికాలం సమీపిస్తున్నందున ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా ఒక పూట పనికి ఉత్తర్వులు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు పులి మల్లేష్ మండల ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి రాజేందర్ ,గోవర్ధన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో బిజెపి నాయకులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి విజయం సాధించిన సందర్భంగా తుంగూరు గ్రామం బస్టాండ్ లో బిజెపి బీర్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఆడెపు నరసయ్య, ఇన్చార్జి పాత రమేష్, పట్టభద్రుల ఇన్చార్జి ఘర్షకుర్తి రమేష్ , శ్రీపతి రమేష్ లు మాట్లాడుతూ మేధావి వర్గం పట్టభద్రులు అందరూ బిజెపి వైపే ఉన్నారని ఈ విజయంతో ముందు స్థానికంగా జరిగే అన్ని ఎన్నికలలో విజయం సాధిస్తూ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి డబుల్ ఇంజన్ సర్కారుతో మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని బీర్పూర్ మండలంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి ప్రభంజనం ఉంటుందని ఇందుకోసం బిజెపి కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్సీ విజయం కోసం కృషి చేసిన మండల బిజెపి కార్యకర్తలు ఓటు వేసి గెలిపించిన పట్టభద్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మణ్, బండారి రవి, భూమేష్, ఉయ్యాల స్వామి, మామిడిపల్లి లింగన్న, నర్సింగం, రంజిత్, కంది రమేష్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో పదవ తరగతి పిల్లలకు తుంగూరు గ్రామానికి చెందిన జై గణేష్ యూత్ యువకులు విద్యార్థిని విద్యార్థు లందరికీ ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు కనబరచాలని శుభాకాం క్షలు తెలియజేశారు. యూత్ అధ్యక్షులు లక్కాకుల వెంకటేష్ విదేశాల్లో ఉన్నప్పటికీ తమ గ్రామాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ జై గణేష్ యూత్ తో తమ మిత్రులతో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజే సిన సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జై గణేష్ యూత్ సభ్యులు పొన్నమల్ల నాగరాజు ,కంది భీమన్న,కంది విజయ్,గడి పెల్లి అజయ్, వెంకటేష్ కోమళ్ళ వంశి ,శీలం హర్షిత్ జై గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడం శుభపరిణామం

**సూర్య,రాయికల్**



మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య విస్తృత ఆవర్తన పట్టిక లోని 118 మూలకాల జ్ఞాపకశక్తి పోటీలను నిర్వహించారు.ఇందులో భాగంగా 118మూలకాలను చూడక చదివిన తాడూరి అన్విత, ధనరేకుల గంగోత్రి,బండి శ్రీవల్లి, మామిడిపెల్లి సరస్వతి, నూకల సాత్విక్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు . రమణి చేతుల మీదుగా సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య నగదు బహుమతి ప్రోత్సాకంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం శుభ పరిణామం అని,సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయున్ని, గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు శంకరయ్య,మహేష్, సహాభాజ్ హుస్సేన్, సంజయ్ కుమార్,ఖమారుద్దీన్, వేణుగోపాల్,రాజగోపాల్,సురేష్, పుష్పలత,భవాని, సరోజన,శైలజ వంశీదర్రావు లు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**సూర్య,రాయికల్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాయికల్ పట్టణం లోని ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముంద స్తుగా మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు జిల్లాల లావణ్య,ప్రధాన కార్య దర్శి సిద్ధంశెట్టి స్వప్న,కోశాధికారి అయిత మాధవి తోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ సా పాఠశాల వద్ద పేలిన గ్యాస్ సిలిండర్ తప్పిన పెను ప్రమాదం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని టీఆర్నగర్లో శుక్రవారం గ్యాస్ సిలిండర్ పేలి పెను ప్రమాదం తప్పింది. మదర్ సా - అరాబిక్ పాఠశాల ముందు ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదం జరిగింది. హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పివేశారు. పెను ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇంట్లో వస్తువులు కాలిపోయి ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25 శాతం రిబేటును సద్వినియోగం చేసుకోండి

## - జిల్లాలో 44వేల437 దరఖాస్తులకు ఫీజు నిర్ణయించబడింది
## - ఈ నెల 31 వరకు మాత్రమే గడువు ఉంది
## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వెల్లడి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల 31 లోపు ఆన్లైన్లో ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం రిబేటు లభిస్తుందని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దరఖాస్తు దారులు ఎల్ఆర్ఎస్ 2020 వెబ్ సైట్ లోకి వెళ్లి పరిశీలించినట్లయితే వారియొక్క దరఖాస్తు కు సంబంధించి ఫీజు వివరాలు తెలుస్తాయని జిల్లాలోని కార్పొరేషన్, సుడా మున్సిపాలిటీలు



అన్నీ కలిపి 44 వేల437 దరఖాస్తులకు ఫీజు నిర్ణయించబడిందని తెలిపారు. ఫీజు నిర్ణయించబడని 1435 దరఖాస్తులు ప్రోహిబిటెడ్‌లో లేనట్లయితే మళ్లీ ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే తిరిగి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.పది శాతం ప్లాట్లు అమ్మిన వెంచర్స్‌కు కూడా మిగితా ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ కట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు.ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎల్ఆర్ఎస్ లేని ప్లాట్లకు భవిష్యత్తులో ఎలాంటి అనుమతులు కానీ రిజిస్ట్రేషన్ లు కానీ కావని పేర్కొన్నారు. దరఖాస్తు దారులకు ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్లు 9652404978 మరియు 7093750333కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపివో ఆంజనేయులు,ఫీల్డ్ ఆఫీసర్లు అజయ్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు బంగారు పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గణితానికి, సైన్స్ ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపున్నదని, విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతిగదుల్లోని విషయాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా విశ్లేషిస్తు వివిధ అంశాలపట్ల పట్టు సాధించాలని కోరారు. పట్టు సాధించిన వారిని వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా పాఠశాలలో వివిధ అంతర్జాతీయ, జాతీయ సంస్థలతో నిర్వహింపబడే పలు పోటీ పరీక్షలకు ఎంపిక చేయడమే కాకుండా వారికి అన్నిరకాలుగా వనరులను కల్పించాలని తద్వారా ఉత్తమమైన ఫలితాలు వస్తాయని చెప్పారు.ప్రాథమికంగా విద్యార్థులకు నిపుణుల సమక్షంలో ప్రాథమిక పరీక్ష నిర్వహించి అందులో అద్భుతంగా రాణించిన వారికి బహుమతులతోపాటు నగదు పారితోషకాలు సైతం అందజేస్తారని చెప్పారు. ఈ క్రమంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన నేషనల్ టీచర్స్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి గణిత ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి జి. సహర్ష్,6వ తరగతి, బంగారు పతకం, ప్రశంసా పత్రం, డి.చంద్రహాస్, 6వ తరగతి, బంగారు పతకం, ప్రశంసా పత్రం, యన్.సహర్ష్, 7వ తరగతి, బంగారు పతకం మరియు ప్రశంసా పత్రం, ఇ. లిఖిత్ కుమార్, 7వ తరగతి, రజత పతకం, ప్రశంసా పత్రం, కృష్ణ ప్రతీక్, 9వ తరగతి, బంగారు పతకం, ప్రశంసా పత్రం, జి. హేమంత్ జాదవ్, 9వ తరగతి, రజత పతకం, ప్రశంసా పత్రం, జి. సాయి సంహిత్, 8వ తరగతి, బంగారు పతకం, జాతీయ స్థాయి 2వ ర్యాంకు సాధించారు.జాతీయ స్థాయి సైన్స్ ఒలంపియాడ్‌లో జి. విభువన్ రామ్, 4వ తరగతి, రజత పతకం, ప్రశంసా పత్రం, డి. అనుశ్రీ, 6వ తరగతి, బంగారు పతకం, ప్రశంసా పత్రం, కృష్ణచైతన్య, 7వ తరగతి, బంగారు పతకం, ప్రశంసా పత్రం, కె. తనీష్ రెడ్డి, 9వ తరగతి, రజత పతకం, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆల్ ఇండియా ట్యాలెంట్ సర్చ్ (ఎ.ఐ.టి.యస్.ఇ) లో యన్. వినాయక్, 7వ తరగతి, రజత పతకం, ప్రశంసా పత్రం, జి. సాయి సంహిత్, 8వ తరగతి, రజత పతకం, ప్రశంసా పత్రం అందుకున్నారు.విజేతలందరికి పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీజీ ఎన్పీడీసీఎల్ ఉద్యోగులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ టీజీ ఎంపీడీసీఎల్ గెస్ట్ హౌస్ ఆవరణలో డాక్టర్ రాకేష్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని టీజీ ఎన్పీడీసీఎల్ ఉద్యోగుల కొరకు ఏర్పాటు చేశారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని కరీంనగర్ పర్యవేక్షక ఇంజనీరు మేక రమేష్ బాబు ప్రారంభించినారు.ఈ నేత్ర వైద్య శిబిరంలో 135 మంది విద్యుత్ ఉద్యోగులు పరీక్షలు చేపించుకున్నారు ఈ కార్యక్రమంలో డిఈ టెక్ కే ఉపేందర్ డిఈలు రాజం, చంద్రమౌళి ఏడీలు, పిఓ పాల్గొన్నారు.ఆసుపత్రి వారు అజయ్ కుమార్, మార్కెటింగ్ సాగర్ టెక్నీషి యన్ అఖిల, ఆప్తోమెట్రిస్ట్ స్రవంతి, ఆప్తో మెట్రిస్టులు పాల్గొన్నారు.

## కలుషిత త్రాగు నీరు వస్తోందని కమిషనర్‌కు ఫిర్యాదు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలో నల్లా నీళ్లు కలుషితం అయి వస్తున్నాయని బిఆరెస్ సీనియర్ నాయకులు కొక్కుల రాంమోహన్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కే. నాగరాజుకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని గణేష్ నగర్‌లో గత వారం రోజులుగా రంగు మారిన నల్లా నీళ్లు వస్తున్నాయని,ఈ వార్డు ప్రజలు నల్లా నీళ్ళే త్రాగుతారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కలుషిత నీరు త్రాగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమ నిర్మాణాలపై విచారణ జరపాలని తహశీల్దార్‌కు వినతి

**సూర్య కరీంనగర్ టౌన్**



భారతీయ జనతా పార్టీ కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో కమాన్ పూర్ గ్రామపంచా యతీ పరిధిలో ఉన్న ఇందిరానగర్ కాలనీ సర్వేనెంబర్ (116) ప్రభుత్వ స్థలాంలో కొంతమంది వ్యక్తులు అక్రమ నిర్మాణాలు నిర్మించగా వాటిపై విచారణ జరిపి అట్టి వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకొని అట్టి సర్వే నంబర్ (116) ప్రభుత్వ భూమిని ఇల్లు లేని నిరుపేదలకు అందేలా చూడాలని బీజేపి నాయకులు తహశీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి, కోమటిరెడ్డి అంజన్ కుమార్, వేముల అనిల్, జవ్వాజి రమేష్, బైరెడ్డి వంశీ, సంపత్ చారి, ఇల్లందుల ఆనంద్, గుడిసెల రంజిత్, ఆరే నరేష్,పరుశురాం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నల్లగోని వీరయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం అతిథి బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట మార్కెట్ డైరెక్టర్ సతీష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఎలకపల్లి లక్ష్మణ్, సమ్మిరెడ్డి, మద్దుల ప్రశాంత్, పరిపూర్ణ చారి, శ్యామ్, మాడ కొండల్ రెడ్డి, గడ్డం కుమార్ దనియల్, కార్తీక్, శ్రీకాంత్, గణేష్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన ఔషధి దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని పి. హెచ్.సిలో శుక్రవారం జాతీయ జనౌషధి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పిఎం భారతీయ జనౌషధి పరియోజన కార్యక్రమం కింద జానౌషది దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. జనరిక్ మందులు అత్యంత నాణ్యమైనవని, చౌక ధరలో దొరుకుతాయని, దేశమంతా జనౌషది మందుల దుకాణాలు ఉన్నాయని, వాటిని వినియోగించాలని అన్నారు. ఈ మందులు బ్రాండెడ్ మందుల కంటే 50, 60 శాతం తక్కువగా లభ్యం అవుతాయని, ఆరోగ్య భద్రతకు ఆరోగ్య పరిరక్షణకు చక్కగా ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలందరూ జనరిక్ మందులను వాడటాన్ని అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మధు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, ఎంపిహెచ్ వో విజయేందర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE (ADM) AT KARIMNAGAR**

**O.S.No.556 of 2021**

Between:

**Bank Of India, Karimnagar R/by its Branch Manager S.Prasad**

.....Plaintiff

AND

**Chipelly Venkataiah**

....Defendant

To,

**Chipelly Venkataiah. S/o.Anjaiah R/o H.No. 7-5, Chinthakunta Rural of Karimnagar District-505001 Cell: 8142442608**

...Defendant

Take notice that the above Suit is filed by the above-named Plaintiff against you for Recovery of money of Rs.2,30,826/- with future interest @8. 80% and the same is **posted on 26.03. 2025 at 10.30 A.M.** for your appearance. You are hereby directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above. Otherwise, the matter will be heard on your absence.

Date: 07.03.2025

//BY ORDER OF THE COURT//

**Sd/-**

**AMBALLA MADHAVI**

**Advocate**

**Off: 7-2-894, Mankammathota, Karimnagar**

**Ph.no. 9849688963**


**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## ఆల్ఫోర్స్‌లో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు మహి ళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండి ఎవరికి తీసుకోని విధంగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ రోడ్డు పక్కన ఆగి ఉన్న మోటార్ సైకిల్ ను ఢీ కొట్టింది. అనంతరం పక్కనే ఉన్న పాఠశాల గోడను ట్రాక్టర్ ఢీ కొట్టింది. ట్రాక్టర్ ఢీకొన్న వేగానికి గోడ పిల్లర్ సైతం విరిగి పోయింది. ఈ సంఘటనలో మోటార్ సైకిల్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు ఎగిరి కింద పడ్డారు. ఈ సంఘటనలో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న యాకూబ్‌కు తీవ్ర గాయాలు కాగా ముజాహిద్‌కు స్వల్ప గాయాలయ్యాయి.



వెంటనే యాకూబ్‌ను 108లో ప్రథమ చికిత్స అనంతరం జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిపారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు హుజురాబాద్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 8వ తేది శనివారం 33 కెవి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా హుజురాబాద్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ టౌన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కారణంగా హుజురాబాద్ పట్టణంతో పాటు, బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# అతివ సేవలో 'అవ్ని'



- మాతృత్వం అందించడమే ఆమె లక్ష్యం
- లక్షకు పైగా మహిళలకు వైద్య సేవలు
- ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని
- సంతాన లేమి లేని సమాజ స్థాపనయే వారి లక్ష్యం
- మాతృత్వం పొందడం గొప్ప వరం
- డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని

**సూర్య మెట్ పల్లి**

ఈ ఆధునిక యుగంలో పిల్లలు కనడం అనేది కత్తి మీద సాము లాంటిది. కాలానికి అనుగుణంగా మారిన పరిస్థితుల వల్లనో, ఆహారపు అలవాట్ల వల్లనో లేదా ఇతర ఏదైనా కారణం చేతనో ఈ రోజుల్లో సంతానం పొందడం అనేది మన అదృష్టం పైనే ఆధారపడి ఉంది. అయితే వీటన్నింటిని పటాపంచలు చేస్తూ ఎన్నో రోజులుగా సంతానం లేని దంపతులకు తమ ప్రత్యేక



వైద్యం ద్వారా సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘులు. సుమారుగత ఆర్థిక సంవత్సరాలుగా వైద్యరంగంలో అందులోనూ మహిళలకు ప్రత్యేక వైద్య చికిత్సను అందిస్తూ అరుదైన గుర్తింపును అందం చేసుకున్నారు.

**2000 సంవత్సరంలో వైద్య వృత్తి పూర్తి చేసి...**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రఘులది ప్రేమ వివాహం. చిట్నేని హేమ రెడ్డి 2000 సంవత్సరంలో గైనకాలాజీ విభాగంలో ఎండీ స్థాయి వైద్య విద్యను పూర్తి చేశారు. 2001లో జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘు తొలిసారిగా వైద్యరంగంలో అడుగుపెట్టారు. ఆ సమయంలో మెట్ పల్లి పట్టణ కేంద్రంలో నిత్య సాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలను ప్రారంభించారు. అక్కడి నుండి నేటి వరకు స్త్రీల వైద్య విభాగంలో విశేష సేవలను అందించి ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. మెట్ పల్లి పట్టణంలో నిత్యసాయి ఆసుపత్రి ఏర్పాటు తర్వాత అక్కడి నుండి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి హైదరాబాద్ కు షిఫ్ట్ అయ్యారు. 2019లో హైదరాబాదులోని కొంపల్లిలో 'అవ్ని' ఉమెన్స్ హాస్పిటల్ ను లాంఛనంగా ప్రారంభించారు. అక్కడి నుండి ఇప్పటి వరకు సంతానలేమీ కారణంగా బాధపడుతున్న ఎంతోమంది దంపతులకు సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. కొంపల్లిలోనే కాకుండా 2022లో కూకట్ పల్లిలో, సుచిత్ర సర్కిల్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో మరో మూడు బ్రాంచ్ లను ఏర్పాటు చేసి వైద్య సేవలను మరింత విస్తృతం చేశారు. తమ వద్దకు సంతానం కోసం వచ్చే ప్రతి జంటపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ 99 శాతం సక్సెస్ రేటుతో వైద్య సేవలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన మహిళా ఆసుపత్రుల్లో ఒకటిగా పేరు సాధించింది.

**సామాజిక సేవల్లోనూ ముందంజ...**

జగిత్యాల జిల్లా మెట్ పల్లికి చెందిన డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని వైద్య రంగంలోనే కాకుండా సామాజిక సేవల సైతం తమదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. 2004 నుంచి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించి నిరుపేద ప్రజలకు అన్ని రకాల సేవలను అందించారు. కష్టంలో ఉన్న ఎవరినైనా సరే వారిని గుర్తించి ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉన్నారు. అంతేకాకుండా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలను సైతం ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించడంతో పాటు మందులను సైతం ఉచితంగా అందించి తమ దయా గుణాన్ని చాటుకుంటున్నారు. వేలమందికి ఉచిత వైద్య సేవలనందించి వారి దృష్టిలో దైవంగా పేరు సంపాదించారు. సుమారు 1000 మందికి పైగా నిరుపేదలకు ఉచితంగా ఆపరేషన్లు సైతం చేసి మందులను పంపిణీ చేయడం విశేషం.

### ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రఘు చిట్నేని...



వైద్య రంగంలో డాక్టర్ హేమ రఘు చిట్నేని అందిస్తున్న సేవలను గుర్తించిన నిర్వాహకులు ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు 2024ను సైతం అందించారు. గత సంవత్సరం దేశ రధాని ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డును ప్రముఖ సినీనటి శిల్పా శెట్టి చేతుల మీదుగా డాక్టర్ హేమ రఘు చిట్నేని ఈ అవార్డును అందుకోవడం విశేషం. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందుకోనున్నారు.

### మాతృత్వం పొందడం గొప్ప వరం

**- డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని..**



పెళ్లయిన ప్రతి జంట కల సంతానాన్ని పొందడం. అందులోనూ మహిళకు మాతృత్వం పొందడం అనేది చాలా గొప్ప వరం. ప్రస్తుతం ఈ ఆధునిక యుగంలో ఆహారపు అలవాట్ల కారణంగా లేదా కుటుంబపరమైన జన్యు సంబంధిత కారణంగా కొంతమంది జంటలకు పిల్లలు కనడం గగనంగా మారింది. వారు ఎన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ సంతానం పొందలేకపోతున్నారు. అయితే అలాంటివారికి మా ఆస్పత్రిలో ప్రత్యేకమైన విధానం ద్వారా చికిత్సను అందిస్తూ వారికి సంతాన సాఫల్యాన్ని కలిగిస్తున్నాము. ఇప్పటికీ ఎన్నో వేల మందికి మా ఆస్పత్రిలో సంతాన సాఫల్యాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులోనూ ఈ వైద్య సేవలను ఇదేవిధంగా కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తాము.

# మహిళల సంక్షేమం కోసమే శుక్రవారం సభ

**- ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు.. - ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలి - కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళల సమస్యలు పరిష్కరించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు శుక్రవారం సభ ద్వారా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ లోని జగ్జీవన్ రావ్ కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మహిళలతో మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రంలో జరిగే ఈ సభకు వస్తే మహిళలకు అన్ని ఆరోగ్య విషయాలు తెలుస్తాయన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, ఊరు.. తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు తమ భోజనంలో అన్ని పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు.గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమతుల్య ఆహారం తీసుకుంటే మందుల అవసరం ఉండదని.. గర్భిణులు తప్పనిసరిగా కాల్షియం, ఐరన్ మాత్రలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని.. మహిళలు విధిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షలే ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుంటే రూ.40 వేలకు పైగా ఖర్చు అవుతాయన్నారు.బీపీ, షుగర్, రక్తహీనత తదితర వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలతో పాటు అన్ని రకాల మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు పిల్లలను పంపించాలని సూచించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు.





**ప్రాథమిక పాఠశాల సందర్శన**

కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. పలు పాఠ్యాంశాలను ప్రశ్నించగా చిన్నారులు సరైన సమాధానం చెప్పడంతో కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పాఠశాలలోనే అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయడం కోసం అదనపు గది నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యువో సబిత, మెప్మా పీడీ వేణుమాధవ్, డిప్యూటీ డిఎంహెచ్వో సుజాత, డిసిపిఓ పర్వీన్, పిఓ సనా తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్.

**- ఈనెల 10 నుంచి 14 వరకు స్పెషల్ డ్రైవ్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలోని అన్ని గ్రామాలలో ఈనెల 10 నుంచి 14 వరకు ఐదు రోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని పేర్కొన్నారు. ఖాళీ స్థలాల్లో ప్లాస్టిక్, చెత్త ఉండకుండా శుభ్రం చేయాల న్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు అయ్యే ఖర్చు సదరు స్థలం యజమాని నుంచి వసూలు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామం లోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ నీటి ప్రవాహకానికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, నర్సరీ, క్రీడా ప్రాంగణాలను శుభ్రంగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను ,ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ఈనెల 15 లోపు 100 శాతం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామంలోని అన్ని వార్డులలో ఫాగింగ్ చేయించాలని, మాంసాహారం విక్రయించే దుకాణాలలో తాజా వస్తువులు మాత్రమే అమ్మేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ లో అందరూ ఎంపిఓలు, ఎంపీడీవోలు, డి ఎల్ పి ఓ లు, డిపిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్ నిబంధనలు పకడ్బందీగా అమలు

## - రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎల్‌ఆర్‌ఎస్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్‌ఆర్‌ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈసందర్భంగా దాన కిషోర్ మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ 2020 క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజుతో పాటు ప్రో- రాటా ఓపెన్ స్పెస్ చార్జీలను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్లకు ఆటోమేటిక్‌గా ఎల్‌ఆర్‌ఎస్‌కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువుల నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు. స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10 శాతం ప్లాట్లు విక్రయించిన లే ఔట్‌లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా, మండలం, గ్రామ సర్వే నెంబర్ విస్తీర్ణం, లేఔట్ లోని మొత్తం ప్లాట్లు క్రయవిక్రయ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్ నెంబర్లు సంవత్సరం వంటి అనేక వివరాలతో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్‌ఆర్‌ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా వాట్స్ అప్ గ్రూపులు తయారు చేసి ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఒ వీర బుచ్చయ్య, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, డి ఎల్ పి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరకంగానే కాకుండా మానసికంగా ధృఢంగా ఉంటారు

## - రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్



**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రీడలతో శారీరకంగానే కాకుండా మానసికంగా ధృఢంగా ఉంటారని రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో జరుగుతున్న బి-జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో వరంగల్ కు చెందిన వాగ్దేవి (జేఎన్టీయూ) ఇంజనీరింగ్ కళాశాల గ్రూప్-బి విజేతగా నిలిచి సెమీ ఫైనల్ కు అర్హత సాధించింది. ఆడిన రెండు మ్యాచ్ లోను గెలిచి సెమీ ఫైనల్‌కు చేరుకుంది. ఉదయం జరిగిన మ్యాచ్‌లో వరంగల్‌కు చెందిన వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్ కు చెందిన వాగేశ్వరి పై సునాయసంగా గెలిచింది. వాగ్దేవి 128 పరుగులు చేసింది. కొట్టె రాకేష్ 34, బండారు అభినయ్ 30 పరుగులు చేయగా వినయ్ రెండు వికెట్లు తీశారు. వాగేశ్వరి కేవలం 51 పరుగులు చేసి ఓటమి పాలయింది. కళ్యాణ్ 4, అభినయ్ 3 వికెట్లు తీశారు. వాగ్దేవికి చెందిన అభినయ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు. రెండో మ్యాచ్ లో వాగేశ్వరి ని హుజురాబాద్ కిట్స్ ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన కిట్స్ 7 వికెట్లకు 163 పరుగులు చేసింది. కె.రాంచరణ్ 40, సాయి 38 పరుగులు చేయగా ఫర్హాన్ 2 వికెట్లు తీశారు. అనంతరం వాగేశ్వరి 131 పరుగులే చేసింది. సాయి 3, వంశీ 2 వికెట్లు తీశారు. సాయి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన కిట్స్ కేవలం 66 పరుగులే చేసింది. సాయి 25 పరుగులు చేయగా అజయ్ రెడ్డి 4, అభినయ్ 3, కళ్యాణ్ 3 వికెట్లు తీశారు. అనంతరం వాగ్దేవి 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రాకేశ్ 30 పరుగులు చేయగా వంశీ రెండు వికెట్లు తీశాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా అజయ్ రెడ్డి ఎంపికయ్యాడు. బహుమతి ప్రదానానికి రామగిరి ఎస్సై చంద్రకుమార్ హాజరై బహుమతులు అందించారు. ప్రతి విద్యార్థి నిత్యం ఏదో ఒక ఆటను ఆడాలన్నారు. దీంతో శారీరకంగానే కాకుండా మానసికంగా ధృఢంగా ఉంటారన్నారు. క్రమశిక్షణ అలవరుతుందన్నారు. ముఖ్యంగా పోటీతత్వం ఏర్పడి భవిష్యత్తులో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలి

## - డిహెచ్పిఎస్ కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్



**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా డిహెచ్పిఎస్ కౌన్సిల్ సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్లో జిల్లా ఉపాధ్యక్షులు కలెపాక వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 10,11,12 తేదీలలో వేములవాడలో జరుగు రాష్ట్రస్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ సంక్షేమం పేరిట గడిచిన ఏడు దశాబ్దాలుగా అనేక పథకాలు ప్రవేశపెట్టి ఎంతో గొప్పగా అమలు చేస్తున్నట్టు చెప్పినప్పటికీ ఈ వర్గాల్లో వెనుకబాటుతనం పేదరికం పోలేదని ఇప్పటికీ సమాజంలో అత్యంత పేదరికం అనుభవించే వారే దళితులు అని అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి మాట్లాడుతూ ప్రత్యేక చట్టాలు సదుపాయాలు సబ్ ప్లాన్ తదితర సౌకర్యాలు కల్పించామని చెప్పున్నప్పటికీ దళితుల బతుకులు మౌలికమైన మార్పు రావటం లేదని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల విద్య సామాజిక వికాసంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన ఎస్సీలకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని అన్నారు. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం మూలంగా దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతున్న అన్నారు. ఈ నెల 10వ తేదీ నుండి జరిగే రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరాలకు రాష్ట్ర జాతీయ స్థాయిలో మేధావులైనటువంటి దళిత ప్రొఫెసర్ వచ్చి రాష్ట్ర శిక్షణ శిబిరాలలో దళితులపై జరుగుతున్న దాడులు సమస్యలపై ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి, ఉపాధ్యక్షులు గంగాధర రఘు, ఆఫీస్ బేరర్ ఖండే ఎల్లయ్య, నాయకులు కొంకటి మొగిలి, చంచల భీమయ్య, రమేష్, మొగిలి పరశ రాములు పాల్గొనడం జరిగింది.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని చిట్యాలపల్లి, భూపాలపట్నం గ్రామాలకు చెందిన కొండపర్తి అరుణ్ కుమార్, నాంపెల్లి అలేఖ్యలు రెండు రోజుల క్రితం కరీంనగర్‌లో ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల చొప్పదండిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాగంపేట గ్రామానికి చెందిన వొడ్నాల రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

### నేడు పంచాయతీ కార్యాలయాల్లో

# మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య పాలకుర్తి**



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు పంచాయతీ కార్యదర్శులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చెందిన ఉత్తమ మహిళ సన్మానించడంతో పాటు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికుల్లో ఒకరిని ఎంపిక చేసి సన్మానించేందుకు ఏర్పాట్లు చేశారు. మరోవైపు శుక్రవారం మహిళా సమాఖ్య భవనంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది అలాగే వుమెన్ ట్రాకింగ్ పై ఏపిఎం సదానందం మహిళలను అవగాహనపరిచారు. ఈ సందర్భంగా మహిళలకు నా హక్కులను చట్టాలను ఆయన వివరించారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం శనివారం హైదరాబాదులో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు మండలం నుండి ఐదుగురు మహిళలు హాజరవుతున్నట్లు కూడా ఏపీఎం సదానందం తెలిపారు.

# నూతన నియామకం...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మండల్ భూపాల్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు జాపతి రాజేష్ పటేల్ పెద్దబొంకూరు గ్రామానికి చెందిన తిరుక్కొళ్ళూర్ శ్రీనివాసమూర్తిని రాష్ట్రీయ హిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### మానేరు కాల్వ పై

# సిసి రోడ్డును నిలుపుదల చేయాలని నిరసన

## - నిరసన తెలియజేసిన రైతులు బిజెపి నాయకుడు మీసా శంకర్

**సూర్య ముస్తాబాద్**



ఎగువ మానేరు కుడి కాలువపై సీసీ రోడ్డు నిర్మాణం నిలిపివేయాలని బిజెపి నాయకుడు మీస శంకర్ రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశాడు. కాలువకు నాలుగు ఫీట్ల స్థలాన్ని వదిలి సీసీ రోడ్డు నిర్మాణం ను చేయాలని అన్నారు. పట్టణంలోని మురికి నీరు కాలువలోకి కలవడం ద్వారా నీరు కలుషితం అవుతుందని అన్నారు. కాలువలో మూరిక నీరు కలవడం వల్ల పిచ్చి మొక్కలు పెరిగి దోమలు ఈగలు వ్యాప్తి చెందుతున్నాయని వాటి వల్ల ఎస్సీ కాలనీలోని ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని అన్నారు. సోమవారం రోజున ప్రజావాణిలో కలెక్టర్కు సీసీ రోడ్ల నిర్మాణం నిలిపివేయాలని ఫిర్యాదు చేశామని తెలియజేశారు. సంబంధిత ఇరిగేషన్ డి సంబంధిత ఇరిగేషన్ డి ఈలకు సిసి రోడ్ల నిర్మాణం ను నిలిపివేయాలని లస్సర్లకు తెలుపగా సీసీ రోడ్ల నిర్మాణంను నిలిపివేశామని వారు తెలియజేశారు.

# వృద్ధురాలు కనబడుట లేదని పోలీసులకు ఫిర్యాదు


**సూర్య-కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ల గంగు (76) కనబడడం లేదని అక్క కొడుకు గుగ్గిళ్ళ రాజరెడ్డి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఆమె భర్త 20 సంవత్సరాల క్రితం చనిపోయారని, సంతానం లేకపోవడంతో ఇంట్లో ఒంటరిగా నివసిస్తూ గత కొంత కాలంగా మతిస్థిమితం కోల్పోయి తిరిగేదని, శుక్రవారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లిపోయిందని అంతట వెతికినా ఆచూకీ దొరకలేదను పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టెల పంపిణీ

**సూర్య, గన్నేరువరం**



గునుకుల కొండాపూర్ పాల ఉత్పత్తి దారుల డైరీ చైర్మన్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పుస్తెమట్టెల పంపిణీ సంపంగి కొమురయ్య పోచవ్వ కుమార్తె పుస్తె మట్టెలు ఇవ్వడం జరిగింది. కరీంనగర్ డైరీ పాడి రైతులకు సంక్షేమ పథకాలు అందించడంలో కరీంనగర్ డైరీ నెంబర్ వన్‌గా నిలిచింది. రైతులు పాడి ఉత్పత్తిదారులు వినియోగించుకోవాలని డైరీ చైర్మన్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ సూపర్వైజర్ ధనుర్భాన్ నేలపట్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే మరింత సంక్షేమం సాధ్యం

- ఉద్యోగుల పని సంస్కృతి మెరుగు పడాల్సిన అవసరం ఉంది
- 38వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ నేనావత్ బలరాం
- సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం సంపూర్ణ సహకారం
- నూతన గనుల సాధన, బొగ్గు ధరల తగ్గింపునకు తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు
- ప్రగతితో సంక్షేమమూ కలిసి నడవాలన్నదే మా అభిమతం
- గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని... అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతో పాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధరలు కోల్ ఇండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధర తో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, కనుక మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని, ఇది చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు. భూగర్భగనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు 12 నుంచి 16 వేల రూపాయలకు చేరుకుంటుందన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించా లంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్విని యోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియో గించాలన్నారు. గైర్హాజరీ చేస్తున్న కార్మికులపై తీసుకునే కఠిన చర్యలకు సహకారం అందించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. ఈ అంశాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సంస్థ కూడా తన మనుగడ కోసం సోలార్ విద్యుత్, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందన్నారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని కార్మికుల్ని చైతన్య పరచాలని. కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తుంటారని, కంపెనీ అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు కూడా కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తారన్నారు. అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా కార్మిక సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని ఆయన కోరారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ లో సింగరేణి తరపున ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనకు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ (కోల్‌మూమెంట్) ఎస్ డి.ఎం.సుభాని, జీఎం(పర్సనల్, ఐఆర్ పీఎం) కవితా నాయుడు, జీఎంలు పాల్గొ న్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్‌తో పాటు వివిధ ఏరియా నుంచి హాజ రైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక ఉత్పత్తి సంబంధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

**- సంస్థ చైర్మన్ పని విధానానికి ప్రశంసలు**

ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ చైర్మన్ నేనావత్ బలరాం ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసి పోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక చైర్మన్ గా కంటే కార్మిక నాయకుడిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.. గతంలో కార్మికులు చైర్మన్ ని కలవడం అనేది ఎంతో అసాధ్యంగా ఉండేదని, అయితే ఎన్.బలరాంను అందరూ కలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆయన నిర్వహించిన చైతన్య యాత్రలో కార్మికులు నుండి అనేక సలహాలను ఆయన స్వయంగా విన్నారని, వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలు

# రాజకీయంగా దిగజారుడు మాటలుగా బావిస్తున్నా

**- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ రెండు ఎమ్మెల్సీలు గెలిచిన తర్వత మంత్రి పొన్నం ప్రభాకర్ రకరకాల వాఖ్యలు చేస్తు న్నారు. బీజేపి, బీఆర్ఎస్ కలిస్తేనే గెలుపు సాధ్యమైంది అని చెప్పడం అందుకే ఓడిపోయాం అని చెప్పడం వారు రాజకీయంగా దిగజారుడు మాటలుగా బావిస్తున్నానని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు.కరీంనగర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరిగితే...అభ్యర్థులను పోటీలో పెట్టలేని దివాలాకోరు స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది వాస్తవమా..? కాగా...? అని ప్రశ్నించారు. మూడు చోట్ల అభ్యర్థులను పోటీలో పెట్టింది... భారతీయ జనతా పార్టీ మాత్రమే అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో అభ్యర్థులను పెట్టనటువంటి నిస్సాహాయ స్థితిలో ఉన్న పార్టీ కాంగ్రెస్...ఈ విషయాన్ని ముందుగా పొన్నం ప్రభాకర్ ఒప్పుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు.బీజేపీ పార్టీ ఎమ్మెల్సీ లో గెలుపు సాధించింది అంటే బండి సంజయ్ కుమార్ కృషి ఉంది.సాక్షాత్తు పట్టభద్రుల స్థానంలో ఓడిపోయిన అభ్యర్థి చెబుతున్నారు...కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం లేమీ ఉందని, సరైన నాయకుడు కాంగ్రెస్ పార్టీ లో లేరు అని చెప్పినా మీరు గుర్తుంచుకోపోతే అది మీ యొక్క దౌర్భాగ్యంగా బావిస్తున్నా అని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ స్వయంగా ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మద్దతు ఇచ్చిన విషయాన్ని మరిచి పోవద్దు అని అన్నారు. దమ్ముంటే రాజీవ రహదారిని నేషనల్ హైవేగా మార్చాలని మమ్మల్నే డిమాండ్ చేస్తున్నారు. స్టేట్ హైవే నెంబర్ 1 ను నేషనల్ హైవేగా మార్చాలని కోరడం అంటే మీ ఆలోచన ఏ విధంగా ఉందో అర్థమౌతుంది అని అన్నారు. మంత్రి బండి సంజయ్ ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే... రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ ని ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీని గెలిపిస్తారు అని అన్నారు. కార్మికులకు ఉన్న వేతనాలను తగ్గించి...ఇబ్బందులకు గురి చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ మాజీ కార్పోరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణ అధికారిని సన్మానించిన టీఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా అటవీ శాఖ ఉద్యోగుల ఆఫీసులోనే హెచ్ బాలామణి ఐ ఎఫ్ ఎ్స,డి ఎఫ్ ఓ జిల్లా అటవీ శాఖ అధికారి సమక్షంలో ఆఫీస్ విజిట్ వచ్చిన సి. శరవణన్ ఐ ఎఫ్ స, (చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) అటవీ సంరక్షణ అధికారి రాజన్న సిరిసిల్ల సర్కిల్ సిద్దిపేటని కరీంనగర్ జిల్లా జేఏసీ అధ్యక్షులు టీ ఎన్జిఓల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి చాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోల కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, మల్లా రాజేశ్వరరావు,సర్దార్ హర్మిందర్ సింగ్, లవ కుమార్, సుమంత్ రావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, పద్మా రెడ్డి, అటవీ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, సిద్దిపేట జిల్లా నరేష్, అటవీ శాఖ ఉద్యోగుల సంఘం కార్యదర్శి జియా సంపత్, అఫ్రోజ అలియా నరేందర్ రావు, రామకృష్ణ, సాయి చైతన్య, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, అటవీ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న కరీంనగర్ సోషల్ మీడియా సంగమం

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్ సమాచార భారతి ఆధ్వర్యంలో మార్చి 9, ఆదివారం రోజున కోతి రాంపూర్‌లోని పాండురంగ ఫంక్షన్ హాలులో సోషల్ మీడియా సంగమం కార్యక్రమం ఉంటుందని సమాచార భారతి బాధ్యులు ఓ ప్రకటనలో తెలిపారు.సోషల్ మీడియాలో వివిధ ప్లాట్ ఫాం యూట్యూబ్, ఫేస్ బుక్, ఎక్స్ ట్విట్టర్, కూ, ఇంస్టాగ్రామ్, బ్లాగ్స్, వాట్సాప్ ఇతర సమాచార సైట్స్ లలో దేశం, ధర్మం, సమాజంలోని మంచిని పంచడం కోసం పని చేస్తూ జాతీయ భావజాలం గలిగిన సోషల్ మీడియా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, స్పీకర్స్ గా సమాచార భారతి జాయింట్ సెక్రటరీ వి. ప్రదీప్ కుమార్, జర్నలిస్టు నవత హాజరవుతారని తెలిపారు. ప్రోగ్రాంలో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ కోసం https://forms.gle/WHC4bNyUcqywJnqH 8లింకు ద్వారా చేరవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత కార్యక్రమం సంబంధించిన మిగతా వివరాల కోసం వాట్సప్ లింకు ద్వారాhttps://chat.whatsapp.com/KMS96dV5ean6FwA9wXo15H చేరవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం పురాణం రాము, సెల్ నెంబర్ 9490513533, గీకురు శ్రీనివాస్, సెల్ నెంబర్ 9985482292లలో సంప్రదించాలని సూచించారు.

## ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ రివ్యూ మీటింగ్

**సూర్య కరీంనగర్ టౌన్**



టీజీ ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ సమావేశ మందిరంలో శుక్రవారం రోజున నెలవారీ రివ్యూ మీటింగ్‌ను పర్యవేక్షక ఇంజనీర్ మేక రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్ లోని 33 కెవి లింకింగ్ లైన్స్ గురించి రివ్యూ చేయడం జరిగింది. అందులో ఉన్న ఇంకా ఏవైతే వర్క్ కానీ త్వరగా కంప్లీట్ చేయడం అనేది చెప్పడం జరిగింది టౌన్ లో ఇప్పుడు సమ్మర్ వస్తుంది కాబట్టి ఏమున్నాగాని 80% ఏమో 100% ఏమో ఉన్న ఏదైతే డి టి ఆర్ లు ట్రాన్స్ఫార్మర్ వాళ్ళు కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. ఏజీఎల్ పెండింగ్ ఏమైనా ఉన్నా కూడా రైతులు అన్ని డిలీట్ చేసి వాళ్లకు కూడా ఏమైనా ట్రాన్స్ఫార్మర్లు పెట్టేది ఉంటే పెట్టాలని జరిగింది. ఇంకా విద్యుత్ అంతరాయం లేకుండా గురించి కూడా తక్కువ ఇంట్రక్షన్స్ జరపాలని, సప్లైతోనే వెంటనే ఆల్టర్నేటర్ సప్లై వేరే దానికి తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఇప్పుడు ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ఉన్నాయి కాబట్టి హాస్పిటల్స్ గాని వీఐపీ ఏరియాస్ ఏమన్నా కరెంటు పోయినా కూడా తొందరగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇలు కే ఉపేందర్, రాజం, తిరుపతి, లక్ష్మారెడ్డి, కాళిదాసు, చంద్రమౌళి, ఎస్సెఓ రాజేంద్రప్రసాద్, ఏడీలు, సబ్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అధిక ఉత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికతలో ఆస్ట్రేలియాతో ముందడుగు

## - ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



బొగ్గు మైనింగ్‌లో అధికోత్పత్తి, యంత్రాలు, ఆధునిక రక్షణ సాంకేతికతలో ఆస్ట్రేలియా కంపెనీలతో ముందడుగు వేస్తామని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ నేనావత్ బలరాం తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం సాయంత్రం జరిగిన 13 ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతుందని, కనుక భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలను, అత్యాధునిక రక్షణ, భద్రత వ్యవస్థలను సింగరేణి సమకూర్చుకునే ఉద్దేశంతో ఉందన్నారు. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పాదనను కంపెనీ భారీగా పెంచే ఆలోచన చేస్తుందని, విద్యుత్తును నిల్వ ఉంచుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంలకు కూడా తమ వద్ద అవకాశం ఉంటుంది అన్నారు.ఇంకా సింగరేణి సంస్థ చేపట్టనున్న పలు వ్యాపార విస్తరణ చర్యలను కూడా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలకు అవసరమైన యంత్రాలు, వ్యవస్థల ఏర్పాటుకు ఆస్ట్రేలియన్ కంపెనీలు సహకరించవచ్చని సూచించారు. ఆస్ట్రేలియా కంపెనీల ఉత్పత్తులను పరిశీలించి మేలైన, లాభదాయకమైన వాటికి అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. లాంగ్ వాల్ టెక్నాలజీ, ఇతర సాంకేతికతల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓబీ బొగ్గు తవ్వకాన్ని మరింత సమర్థంగా నిర్వహించేందుకు, ఉత్పాదకత పెంచేందుకు అవకాశం ఉన్న యంత్ర పరిజ్ఞానం అవసరమై ఉందన్నారు అలాగే మెరుగైన డంపుల భద్రత, సమాచార వ్యవస్థలకు కూడా తమ వద్ద అవకాశం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ విదేశాల్లో ఖనిజాల ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, ముఖ్యంగా కీలక ఖనిజాలను ఉత్పత్తి చేయడానికి లాభసాటి భాగస్వామ్యాన్ని సింగరేణి కోరుకుంటుందని తెలియజేశారు. ఆస్ట్రేలియా దేశం నుంచి విచ్చేసిన 13 కంపెనీల ప్రతినిధులు తమ తమ ఉత్పత్తులను సాంకేతికతలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.సింగరేణి సంస్థ తరఫున సీఎండీ నేనావత్ బలరాంతో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు,డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పి&పి) కొప్పుల వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్, జీఎం (కో–ఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని, జీఎం (సిపిపి) ఐత మనోహర్, ఒరిసెంట్, విల్సన్ మైనింగ్ సర్వీసెస్, మైన్వైట్, డీటీఎన్ ఏసియా పసిఫిక్, ఆర్ ఎం ఈ గ్లోబల్, మినరల్ టెక్నాలజీస్, తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్ అధ్యక్షుడిగా వాసుదేవ శ్రీనివాస్

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా సర్జన్స్ అందరిని ఒకే చత్రం కిందికి తెస్తూ ఈరోజు మైత్రి హెూటల్‌లో జరిగిన సమావేశం లో కరీంనగర్ అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్ (KASS) ఆవిర్భవించింది. ఇట్టి కార్యక్రమం నందు డాక్టర్ సిహెచ్ రవీందర్ రావు, డాక్టర్ వి సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ జి. ప్రశాంత్, డాక్టర్ జయరాం, డాక్టర్ బాస శంకర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ మంగిలాల్, డాక్టర్ సి.హెచ్. ప్రదీప్, డాక్టర్ అరుణ్, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ మోహన కృష్ణ, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ హరికృష్ణ రెడ్డి తదితర సర్జన్స్‌ల బృందం పాల్గొంది. ఈ సందర్భంగా డాక్టర్ వి. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్ (KASS) ద్వారా పలు ఉచిత క్యాంపులు, ఆధునిక సర్జరీ మార్పులను కరీంనగర్ సర్జన్ లకి అందుబాటులోకి తేవడానికి విధివిధానాలు, కార్యాచరణను రూపొందించుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగా రానున్న రెండు సంవత్సరముల కాలవ్యవధికి గాను ప్రెసిడెంట్‌గా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్, సెక్రటరీగా డాక్టర్ వి. మంగీలాల్, ట్రెజరర్ గా డాక్టర్ సాయి ప్రసాద్ లు, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి కరీంనగర్ అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్ పలువురు అభినందనలు తెలిపినారు. ఐఎంఏ కరీంనగర్ ప్రెసిడెంట్ డాక్టర్ నరేష్ మరియు టీఎస్ ఎంసి మెంబర్లు డాక్టర్ బండారి రాజ్ కుమార్, డాక్టర్ అమిత్, తానా కరీంనగర్ ప్రెసిడెంట్ డాక్టర్ చాట్ల శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర తానా ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు కోల అన్నా రెడ్డి, ఈద కుమారస్వామి, గవర్నర్ వెంకటేశ్వర్లు, గాలిపెల్లి నాగేశ్వర్, ముస్కుల విద్యాసాగర్ రెడ్డి, లయన్స్ ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి, కొండా వేణు మూర్తి, చిదుర సురేష్, డాక్టర్ రమణాచారి, డాక్టర్ వసంత రావు, డాక్టర్ ఎం. ఎల్. ఎన్. రెడ్డి, డాక్టర్ అలిమ్‌లు శుభాభినందనలు తెలియజేశారు.

# సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక బాధ్యతలో ముందుంటుంది

## - ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**





సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక బాధ్యతలో ముందుంటుందని ఆర్జీ–2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ–2 ఏరియా వకీల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా సింగిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆర్జీ–2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్జీ–2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆదేశానుసారం ఎస్ఓటు జీఎం ఏం.రాముడు ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతి మనిషికి డబ్బు సంపాదన కంటే ఆరోగ్యకరమైన జీవితం ఎంతో ముఖ్యమని ఎస్ఓటు జీఎం ఏం.రాముడు అన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాధ్యతగా ముందుంటుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, సింగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, పర్యావరణ అధికారులు సురేష్ బాబు, వేణు కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణు గోపాల్, డా.ప్రశాంత్, సింగిరెడ్డిపల్లి పంచాయతీ సెక్రటరీ నజ్మా, ప్యారా మెడికల్ సిబ్బంది, సింగిరెడ్డి పల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమాపై ప్రజలకు వివరించాలి

## - ఈడి శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



జీవిత బీమాపై ప్రతి ఒక్కరికి వివరించాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నూతనంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో సేల్స్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జబ్బర్ ఖాన్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని దీంతో ఆ కుటుంబం నష్టాల్లో కూరుకుపోతుందన్నారు. అలాగే జీవిత బీమా ఉంటే వారి కుటుంబానికి ఎంతో ధీమా గా ఉంటుందని అటువంటి అప్పుడు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వారితో బీమా చేయించాలని అన్నారు. చాలామంది బీమా లేకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని అదే బీమా ఉంటే వారి జీవితంలో ఒక వెలుగు వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ వరంగల్ ఉమ్మడి జిల్లాల ఏజీఎం అట్లా సురేష్, డివిజనల్ మేనేజర్ ఏ వెంకటరాజం, బ్రాంచ్ మేనేజర్ మల్లెత్తుల శ్రీనివాస్ యాదవ్, పలువురు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా కార్యదర్శి గణేశ్ అధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీవో వాజిద్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి 1 నుండి వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన విధంగా వేతనాలు చెల్లించాలని ఎస్టీవోలతో నిలిచిపోయిన బకాయి వేతనాలు విడుదల చేయాలని పంచాయతీల బ్యాంక్ ఖాతా పై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నేపథ్యంలో కార్మికుల భద్రత దృష్టిలో ఉంచుకొని ఒకపూట పని కల్పించాలని కోరారు మరియు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గణేశ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు న్యాత నర్సయ్య,మంత్రి వినీత్, శారద, రమేష్ లద్దూరి నర్సయ్య, మల్లేశం, జింక లింగవ్వ, నర్సవ్వ, పూజా పాల్గొన్నారు.

# ఎల్ఐసి యూనియన్ మహిళా విభాగం వితరణ

## - ప్రభుత్వ వృద్ధాశ్రమానికి బ్లూ స్టార్ కూలర్ల అందచేత

**సూర్య, కరీంనగర్ టౌన్**



ఈనెల 8వ తారీఖున జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ అనాధలు, వికలాంగుల ఆశ్రమంకి రెండు బ్లూ స్టార్ నీటి కూలర్లు అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్ వి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాలు సామాజిక బాధ్యతతో గత చాలా సంవత్సరాలుగా నిరంతరాయంగా చేస్తున్న యూనియన్ మహిళా విభాగాన్ని అభినందించారు. ఎల్ఐసి లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలు తోటి సమాజంలో సహాయం కోసం ఎదురుచూస్తున్న ఇలాంటి అనాథలకు వృద్ధులకు వికలాంగులకు చేయూతనిస్తున్న ఎల్ఐసి మహిళా ఉద్యోగుల పట్ల తనకు గౌరవభావం ఉందని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని దీనికి యాజమాన్యం తరఫున తప్పకుండా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్ రావు వామన్ రావు మాట్లాడుతూ చక్కని కార్యక్రమం నిర్వర్తించిన మహిళలకు అభినందనలు, మహిళలందరికీ ముందస్తుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సూర్యకళ, బసవేశ్వర్ అనుపమ, శ్రీలత, మహిళా విభాగం నాయకులు సుధారాణి, శ్రీదేవి, శ్రీలత, డివో యూనిట్ నాయకులు ప్రభాకర చారి, మహేష్, శ్రీదేవిలతో పాటు అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా మహిళా డాక్టర్స్‌కు సన్మానం

**సూర్య, చొప్పదండి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని చొప్పదండి ప్రభుత్వ హాస్పిటల్‌లో డాక్టర్ కీర్తన, హెల్త్ సూపర్వైజర్ శ్రీదేవి, హాస్పిటల్ సిబ్బందిని సావిత్రి బాయి అవార్డు గ్రహీత కొలిమికుంట తాజా మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి సుజాత,తాజా మాజీ కౌన్సిలర్ పేరుమండ్ల మానసలు సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. చొప్పదండి ఎంఎల్ఏ డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రత్యేక పర్యవేక్షణలో పెద ప్రజకు సేవచేయాలని డాక్టర్ సిబ్బందికి సూచిస్తున్నారని అన్నారు.చొప్పదండి పిహెచ్సి లో డాక్టర్ కీర్తన వచ్చిన నుండి ప్రజల కోసం ప్రభుత్వ హాస్పిటల్ అన్నట్లు వైద్యం చేస్తున్నారని కొనియాడారు.ప్రతి రోజు 100 మంది వరకు ఓ పి పెసెంట్స్ వస్తున్నారని,గర్భవతులు డెలివరి కోసం వచ్చిన దాదాపు 18 మందికి నార్మల్ డెలువరీలు చేసినట్లు తెలిపారు.తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమం హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య, మంథని**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఐక్యుఏసి మరియు కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె.కృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మగవారితో సమానంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ప్రతి స్త్రీ తమకంటూ ఆర్థిక స్వాతంత్రాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు. చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే అనేక సాహసాలు మరియు విజయాలు సాధించగలరని అందుకు



ఉదాహరణగా బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి, కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాణి రుద్రమదేవిని ఆదర్శంగా తీసుకోవాలని మానసిక దుర్బలత్వాన్ని విడనాడాలని సూచించారు. కళాశాల మహిళా సాధికారత విభాగం కన్వీనర్ శ్రీమతి మానస మాట్లాడుతూ మహిళలు నాటి నుంచి నేటి వరకు ఇంటా బయట వివక్షతను ఎదుర్కొంటు న్నారని దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్క స్త్రీ ధైర్యంగా ముందుకు సాగాలని విద్య, ఉద్యోగా ల్లో, కుటుంబ బాధ్యతల్లో సమన్వయం చేసుకుం టూ ఆధునిక యుగంలో స్త్రీలు అనేక విజయాలు సాధిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమము ను ఉద్దేశించి ఫర్హానా, సహజ, శ్వేత బిందు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, రజిత బోధనేతర సిబ్బంది అశోక్, శ్రీనివాస్, రాజు, సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీఎం ఆఫీస్ లో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు**

**- ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం నందు మహిళా ఉద్యోగులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ ఆటల పోటీలు అత్యంత ఆసక్తికరంగా సాగాయి. ఉద్యోగ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో



ఆర్థికాభివృద్ధిలో పురుషులకు సమానంగా మహిళా సాధికారత సాధిస్తూ ముందుకు వెల్లుతున్నారని, మన సంస్థలో కూడా మహిళలను ప్రోత్సహిస్తూ అన్ని విభాగాలలో కూడా మహిళా ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఎందులోనూ మహిళలు తక్కువ కాదని సంస్థలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని వారు అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 12 వ తేదీన సిఇఆర్ క్లబ్ నందు ఉ. 10 గం.లకు నిర్వహించు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, ఏరియాలోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## డీజేలపై నిషేధం

**- విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**- డీజే సౌండ్స్ నిర్వాహకుల బైండోవర్**

**- రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

డీజే లపై నిషేధం-విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్స్ ఉపయోగించడంపై నిషేధం



ఉన్నప్పటికీ రామగిరి మండల పరిధిలో పెళ్లి బరాత్‌లకు ర్యాలీలు ఇతర కార్యక్రమాలకు డిజె సౌండ్స్ ఉపయోగిస్తూ శబ్ద కాలుష్యం మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న డీజే నిర్వాహకులను రామగిరి ఎస్సై చంద్రకుమార్ శుక్రవారం తహసీల్దార్ ముందర సత్ప్రవర్తన గురించి బైండోవర్ చేయడం జరిగింది. ఈ విధంగా డిజె సౌండ్స్ ఉపయోగించడం వల్ల వృద్ధులు,గుండె జబ్బులు గల వారికి, చిన్న పిల్లలకి ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ప్రస్తుతం నడుస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షలు అదే విధంగా రానున్న రోజుల్లో జరగనున్న పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో సెంటినరీ కాలనీ మరియు వివిధ గ్రామాల్లో గల డీజే సాంగ్స్ నిర్వాహకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ చేసి తహసీల్దార్ ముందర బైండోవర్ చేయడం జరిగింది. ఈ విధంగా ఎవరైనా చట్ట విరుద్ధంగా డీజే సౌండ్స్ ఉపయోగించినట్లయితే నిర్వాహకులపై అదే విధంగా ఉపయోగించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని, డీజేలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ పెట్టం చంద్రకుమార్ హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్

**సూర్య, బోయినపల్లి**

మండలంలోని అనంతపల్లి గ్రామములో గత నెల 26/02/2025 రోజున అనారోగ్యంతో మరణించిన గంగాధర ఆశయ్య కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. హెల్పింగ్ హాండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మిర్యాలా శరత్ చంద్రా రెడ్డి,మేడారం రమణ,గయిశెట్టి హరీష్,ప్రశాంత్, మహేందర్,రమేష్,నాయిని రాజు,జాగిరి హరీష్,నెల్లి సుమన్ పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో అహల్యాబాయి 300 వ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షక్ మహాసంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో లోకమాత అహల్యాబాయి



హెూల్కర్ 300 వ జయంతి వేడుకలు జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అహల్యాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒక మహిళా అయి ఉండి కొన్ని సంవత్సరాల పాటు ధైర్యంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిన వీరవనిత అహల్యాబాయి అన్నారు. ప్రతి విద్యార్థి అహల్యాబాయి జీవిత చరిత్రను చదవాలని, ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. హైద్రాబాద్ లోని శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ బి.నరేంద్ర కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరై అహల్యాబాయి జీవిత చరిత్రను వివరించారు. రెండు నిమిషాల పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో అహల్యాబాయి జీవితాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. అహల్యాబాయి జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని నరేందర్ కుమార్ మంథని కళాశాల లైబ్రరీకి, దానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**సూర్య, తంగళ్లపల్లి**

జిల్లెల్ల గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ వ్యతిరేక కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంగళ్ళపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి.రామ్మోహన్,ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ హాజరై విద్యార్థులకు ర్యాగింగ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు.విద్యార్థులు ఇటు వంటి చర్యలకు పాల్పడ వద్దని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా శిక్షించడం జరుగు తుందని తెలిపారు.అలాగే షీ టీం అధికారిని విద్యార్థులకు వారి రక్షణలో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.

## ఆటల పోటీల వల్ల ఆరోగ్యం, పోటీతత్వం అలవాడుతుంది

**- ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆటల పోటీల వల్ల ఆరోగ్యం, పోటీతత్వం అలవాడుతుందని ఆర్జీ-2 ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజా వెంకటయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్ సీఓఏ క్లబ్ నందు మహిళలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ ఆటల పోటీలు అత్యంత ఆసక్తికరంగా సాగాయి. ఆటల పోటీల వల్ల ఆరోగ్యం, పోటీతత్వం అలవాడుతుందని, మహిళలందరూ కలిసి మెలసి స్నేహ భావంతో పని చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య అన్నారు. వారు మహిళలతో కలిసి స్వయంగా ఆటలు ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 12వ తేదీన సిఇఆర్ క్లబ్ నందు ఉదయం 10.00 గంటలకు నిర్వహించు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమములో స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కో-ఆర్డినేటర్ బి.దేవరెడ్డి, ఎన్ సీఓఏ క్లబ్ సెక్రటరీ కల్పన, సభ్యులు సృజన, లత, ఇతర మహిళలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ శాతం పెంపు చేసిన మంత్రికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడాన్ని హర్షిస్తూ మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు (లడ్డు) శుక్రవారం తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శాలువాతో సన్మానించి, బోకే అందించారు. ఈ సందర్భంగా బీసీల అందరి తరపున మంత్రి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు (లడ్డు) ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతనంగా జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్లు నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నూతనంగా ఇద్దరు జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్లను నియమిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. భూపాలపల్లి ఏరియాకు పి.రాహుల్, శ్రీరాంపూర్ ఏరియాకు కె. మేఘనలను నియమించారు. వీరు ఆయా ఏరియా జీఎంలకు జాయినింగ్ రిపోర్ట్ అందచేయాలి.

## అనంతపల్లిలో టీబీ ముక్త్ అధికారుల పరిశీలన

**సూర్య, బోయినపల్లి**

టీబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల బృందం అనంతపల్లి గ్రామాన్ని సందర్శించి టీబికి సంబంధించిన రికార్డ్స్, రిపోర్ట్సును పరిశీలించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఇక్కడ టీబీ వ్యాధిగ్రస్తులు లేకపోవడం, పరీక్షలకు పంపించిన తెమడ శాంపుల్స్ అన్ని నెగటివ్ రావడం జరిగిందని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల నివారణ పురోగతిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, బోయిన్పల్లి వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, జిల్లా టీబీ కోఆర్డినేటర్ బిగేందర్ సూపర్వైజర్ శశి కుమార్, కార్యదర్శి అనిల్, ఎస్ టి ఎస్ గంగాధర్, ఏఎన్ఎం సరిత,ఆశ వర్కర్ లత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం...

**సూర్య, గంభీరావుపేట**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వారు మాట్లాడుతూ మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి, సంతోష్ రెడ్డి, చేపూరి కిషన్, పంతులు వారి పద్మజ, చాత్ర బోయిన దేవరాజ్, లయన్స్ క్లబ్ సభ్యులు దోమకొండ ఎల్లం నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్కా చెల్లెల్లు -మట్టిలో మాణిక్యాలు

## - పేదరికం చదువుకు అడ్డుకాదని నిరూపణ



**సూర్య ఇల్లంతకుంట**

మహిళలు సమాజములో పురుషులను ఏ మాత్రం తీసి పోరు అనడానికి అనేక నిదర్శనలు ఉన్నాయి . ఒకప్పుడు పట్టణ ప్రాంతానికే పరిమితమైన మహిళ ల చైతన్యం ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కోకొల్లలు అని చెప్పవచ్చు. మహిళలు అన్నిట్లో సగ భాగం అన్నట్లు ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలలో వారి సేవలు చెప్పనలవి కాదు .మహిళలు కుటుంబానికే పరిమితం అన్న ఒకప్పటి నానుడి ఇప్పుడు ఆ పరిస్థితికి పూర్తి విరుద్ధం. ఉద్యోగాల్లో ,ప్రజా సేవలో ఏ మాత్రం మగ వారిని తీసి పోరు అనడానికి మహిళలు చేస్తున్న కృషి అంతా ఇంతా కాదు. రోజు రోజుకు సమాజములో వస్తున్న మార్పులకు అనుగుణంగా మగ వాళ్ళతో పాటు ఆడవాళ్లను కూడా ఉన్నత విద్య కోసం గ్రామీణ ప్రాంతాల్లో లక్షలు ఖర్చు చేసి తల్లిదండ్రులు ఉన్నత విద్యానభ్యసించేలా చేస్తూ ,ఉన్నత శిఖరాలను వెళ్లేలా చేస్తున్న కృషి అమోఘం. ఆ కోవలోనే మచ్చుకు ఒక ఉదాహరణ మండలములో చోటు చేసుకుంది.రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని వల్లంపట్ల గ్రామ గౌడ కులానికి చెందిన దొడ్ల రేఖ- దేవేందర్ గౌడ్ లు ఒక సాధారణ కుటుంబానికి చెందిన వారు .ఉన్న కొద్ది పాటి భూమిలో దేవేందర్ గౌడ్ వ్యవసాయం చేస్తూ ,రేఖ గ్రామములో అంగన్ వాడి కార్య కర్తగా చిన్న పిల్లలకు సేవలు అందిస్తుంది . వీరికి ముగ్గురు ఆడ పిల్లలు సంతానం. కుమారులు లేరని ఏ మాత్రం నిరాశ పడకుండా కూతుళ్ళనే కొడుకులుగా భావించి వారికి ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే ఉన్నత విద్య నభ్యసించేలా తల్లిదండ్రులు కృషి చేశారు .తల్లిదండ్రులు కష్టం ,ప్రోత్సాహంతో ముగ్గురు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు .తల్లిదండ్రుల ఒత్తిడి లేకుండా వారికి ఇష్టమైన కోర్సుల్లో చేరి విద్యాభ్యాసం పూర్తి చేశారు .ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ పోటీ పరీక్షలో ముగ్గురు పాల్గొని పెద్ద కూతురు దొడ్ల లహరి ప్రియ పోలీస్ శాఖలో సివిల్ కానిస్టేబుల్ గా వేములవాడలో ,రెండవ కూతురు లతశ్రీ వ్యవసాయ శాఖ సిరిసిల్లలో వ్యవసాయ విస్తరణ అధికారిగా ,మూడవ కూతురు లిఖిత కేంద్ర ప్రభుత్వ డిఆర్డీవో సంస్థలో టెక్నీకల్ అసిస్టెంట్ గా ఢిల్లీలో విధులను నిర్వహిస్తున్నారు. ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులను, గ్రామస్తులను ఔరా అనిపించారు. చిన్న వయసులోనే తల్లిదండ్రుల కలలను నెరవేర్చిన ముగ్గురు అక్క చెల్లెల్లు కృషి సమాజానికి ఆదర్శం . మారుమూల గ్రామములో జన్మించి, ప్రభుత్వ విద్యా సంస్థల్లో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ముగ్గురిని ఆదర్శంగా తీసుకోవాలని శ్రేయోభిలాషులు పేర్కొంటున్నారు. నేడు మార్చి 8 అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా వారికి ఆశీస్సులు అందజేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు .

## ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశా లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగంపేట చంద్రశేఖర రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురోగతిని సాధిస్తున్నారని, మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ సమాజం సుభిక్షంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి మొదలుపెట్టి మహిళలకు గౌరవం ఇవ్వాలని, సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినీలు నాంచారి విమల, వతీజ పుష్పలత, కొత్తపేట పద్మావతి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాచర్ల సంపత్, అయిలేని కరుణాకర్ రెడ్డి, తిరుకచ్చి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నముక

**సూర్య, వీణవంక**



కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నముక అని పలువురు నాయకులు తెలిపారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి (కల్లుపల్లి) గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా రాపర్తి రవి, ప్రధాన కార్యదర్శిగా మునిగాల రాజు లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోవు స్థానిక సంస్థ లో పార్టీ జెండా ఎగురవేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, గెల్లు శ్రీనివాస్, మాజీ సర్పంచులు పంజాల సతీష్, పానుగంటి మధుకర్, తాళ్లపల్లి సమ్మయ్య, చేపూరి రాజు, పానుగంటి రాజు, గౌరిశెట్టి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత

**సూర్య, సెంటినరీ కాలనీ**



జూలపల్లి లో ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన బొడ్డుపల్లి రాయమల్లు కుటుంబానికి జూలపల్లి యువత రూ.36 వేల ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రెసిడెంట్ జెమిని గౌడ్, మండల యూత్ అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, గడ్డం మధునయ్య, సందీప్ గౌడ్, ఆకుల శశి, సందవేన నాగరాజు, గడ్డం రాజమహేందర్, మారుతి గౌడ్, నిఖిల్, మారుతి పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**సూర్య - మానకొండూర్**



మండలంలోని అన్నారం గ్రామంలోని గొల్లపల్లి వాడలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈజీఎస్ నిధుల నుండి 15 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు రామగిరి సంతోష్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సీసీరోడ్డుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో ఉన్న ప్రతి వడ లో సీసీ రోడ్డులు నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కృషి తో గ్రామాన్ని మరింత అభివృది పరిచ్చేలా కృషి చేస్తామని అన్నారు.గత ప్రభుత్వం వల్ల అనేక గ్రామంలో ఎలాంటి అభివృది పరచకపోవడం తో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదురుకావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్వామి, లక్ష్మయ్య,రాజయ్య,రామస్వామి, శ్రీనివాస్,అట్ల కొండయ్య తదితరులు పాల్గొన్నారు...

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూరి గ్రామంలో శుక్రవారం కొందరు వ్యక్తులు డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానించడాన్ని నిరసిస్తూ పెద్దపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ ను అవమానించిన వారిపై వెంటనే పోలీసులు దేశ ద్రోహం కేసు పెట్టాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు చాట్ల అమర్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమొగిలి, కండె కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దావఖాన కు కుర్చీలు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో గ్రామ తాజా మాజీ సర్పంచ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య శుక్రవారం హాస్పిటల్ సిబ్బంది, రోగుల సౌకర్యార్థం పల్లె దవాఖానకు కుర్చీలు అందచేశారు. కుర్చీలు అందజేసిన సందర్భంగా సర్పంచ్ కి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ఎమ్ఎల్ ఎచ్ పి.రూప, ఏఎన్ఎం స్వరూప, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్త్రీనిధిలో రాజంపేట మండల సమాఖ్యకు జిల్లా స్థాయి అవార్డు..

**సూర్య రాజంపేట**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన జిల్లా స్థాయి కార్యక్రమంలో, రాజంపేట మండల సమాఖ్య 2024-25 ఆర్థిక సంవత్సరానికి ద్వితీయ అవార్డును అందుకుంది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, మండల సమాఖ్య ఆర్. సాయిలు (ఏపీఎం ), అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, కార్యదర్శి సిహెచ్. లత, అసిస్టెంట్ మేనేజర్ సౌజన్య ఈ అవార్డును స్వీకరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్త్రీనిధి ద్వారా 100% రుణాలు అందజేయడం, రికవరీ సక్రమంగా నిర్వహించడం, పాడి గేదలు, పెరటి కోళ్ళు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం వంటి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.

## మీనాక్షి నటరాజన్ ను కలసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి- శ్యామల దంపతులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించేందుకు అన్ని పార్టీలు ఏకమయ్యాయని, అలాగే 28 వేల చెల్లని ఓట్లలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చినట్లు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం పనిచేసిన పార్టీ కార్యకర్తలకు తగిన గౌరవం ఇవ్వాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెల్పొందేలా ఇప్పటినుండే పార్టీ చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి వివరించారు

## బాధిత కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెక్కు అందజేత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన గజ్జల లింగం గతంలో పొలం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షా %స్త్ర%క్ తో మరణించగా, విద్యుత్ శాఖ ఎక్స్గ్రేషియా క్రింద రు 5 లక్షల రూపాయల విలువ గల చెక్కును శుక్రవారం విద్యుత్ అధికారులతో కలిసి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని మోహన్ రెడ్డికి గతంలో తెలియచేయగా, వరంగల్ వెళ్లి విద్యుత్ అధికారులతో మాట్లాడి చెక్కు రావడానికి కృషి చేశారని, వారికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లూరి రగోతం రెడ్డి, రెడ్డి నాయక్, బంటి ప్రవీణ్, దుంపల బాలరాజు, పెంద్యాల నర్సారెడ్డి, గజ్జల చిన్న రాజు, తోట లింగం, గజ్జల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి భవన్ లో రాఘవ పూర్ ఒగ్గు డోలు కళాకారుల ప్రదర్శన

**సూర్య - పెద్దపల్లి రూరల్**

అమృత్ మహోత్సవం లో భాగంగా న్యూ ఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ లో నిర్వహించిన ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒగ్గు డోలు ప్రదర్శన కు పెద్దపల్లి మండలం రాఘవా పూర్ కుంట సదయ్య ఒగ్గు డోలు కళాబృందం తమ బృందం తో కళా నైపుణ్యత ను ప్రదర్శించారు. మార్చి 6 నుండి 9 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో రాఘవ పూర్ ఒగ్గు డోలు కళాకారులకు ఆహ్వానం అందినట్లు బృందం సభ్యులు కుంట సదయ్య పేర్కొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో తమ బృందం పాల్గొని ఒగ్గు డోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. బృందం సభ్యులలో కుంట సదయ్య, కుంట రాజ్ కుమార్,కె. సదయ్య, కుంట రమేష్ తో పలువురు బృంద సభ్యులు వెళ్లారు.



# సింగరేణి కార్మికుల సమస్యలపై సీఅండ్ఎండి తో చర్చించిన ఏఐటీయుసీ నేతలు

## -పెండింగ్ సమస్యల పరిష్కారానికి అంగీకారం -ఏఐటియుసి నేత వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల అపరిష్కృత సమస్యల పై శుక్రవారం హైదరాబాదులో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం తో చర్చించినట్లు గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. కార్మికుల అలవెన్సుల ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని కోరగా, సంవత్సరానికి రూ.91 కోట్లు సంస్థపై అదనపు భారం పడుతుందని యాజమాన్యం పేర్కొన్నప్పటికిని, యాజమాన్యం చెల్లించేందుకు అంగీకరించిందని తెలిపారు. సొంత ఇంటి పథకం అమలు కు అంగీకరించారని, విధివిధానాలు రూపొందించడానికి కమిటీలో నిర్ణయం తీసుకుంటామని సీఅండ్ఎండి చెప్పారు. సింగరేణి ఉద్యోగులకు హైదరాబాద్ లో కార్పొరేట్ హాస్పిటల్ పెట్టడానికి అంగీకరించారని, పదవీ విరమణ పొంది హైదరాబాదులో నివసిస్తున్న కార్మికులకు మందులు సింగరేణి భవన్ లో ఇచ్చేందుకు అంగీకరించారని, రిటైర్డ్ అయిన కార్మికులు కంపెనీ హాస్పిటల్ లో అడ్మిట్ అయితే నలభై




శాతం హెల్త్ కార్డు లో కట్టింగ్ చేయరని పేర్కొన్నారు. సింగరేణి లో అన్ని మైన్స్ డిపార్ట్మెంట్ లలో కార్మికులకు లాకర్స్, కబోర్డ్స్, ఆఫీస్ లలో ఫర్నిచర్స్ ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు. సింగరేణి లో సెక్యూరిటీ, హాస్పిటల్స్ సిబ్బంది, ఎలక్ట్రీషన్, ఫిట్టర్స్ అన్ని రకాల మజ్దూర్ల డిసిగ్నేషన్స్ ను మార్చుటకు అంగీకరించారని, బదిలీ వర్కర్ బదులు జనరల్ అసిస్టెంట్ ట్రైనీగా ఇస్తారని చెప్పారు. అదేవిధంగా సింగరేణి లో డిస్మిస్ అయినా కార్మికులకు ఐదు సంవత్సరాలలో ఏదైనా ఒక సంవత్సరంలో వంద మస్టర్లు ఉంటే వారికి ఒక అవకాశం కల్పించుటకు అంగీకరించారని, లోక్ అదాలత్ తీర్పు ప్రకారం ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు.

జేఎంఓ, జేటిఓ, జేఏఓ లకు ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాలు ఉన్నవారికి ఈవన్ గ్రేడ్ కు ఎలిజిబులిటీ ఇచ్చుటకు అంగీకరించారని, మారుపేర్లపై పనిచేసిన కార్మికుల పిల్లలకు, డేట్ అఫ్ బర్త్ మార్పు కొరకు సర్టిఫికెట్స్ పెట్టిన వారికి, విజిలెన్స్ కేసుల పరిష్కారానికి యాజమాన్యం గుర్తింపు సంఘంతో కమిటీ వేసి పరిష్కరించుటకు అంగీకరించినట్లు సీతారామయ్య చెప్పుకొచ్చారు. సింగరేణి లో పదకొండు రకాల అలవెన్సులను పెంచుటకు అంగీకరించారని డిస్మిస్ అయినా జేఎంఈటి లందరిని వెంటనే తీసుకుంటారని తెలిపారు. ఈపీ ఆపరేటర్లకు మిషనరీ గ్రేడ్ ప్రకారం డి నుండి సి కి, సి నుండి బి గ్రేడ్ ఇచ్చుటకు అంగీకరించారని, సొంత ఇల్లు కట్టుకున్న వారికి క్వాటర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇచ్చుటకు అంగీకరించారని చెప్పారు. మైనింగ్ స్టాఫ్ తో పాటు ట్రేడ్స్ మెన్స్ లకు కూడా మెడికల్ అన్ ఫిట్ ఐన వారికి సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చుటకు అంగీకరించారని, నవంబర్ 28 న డైరెక్టర్ (పా) సమావేశంలో అంగీకరించిన అంశాలకు సీఅండ్ఎండి బలరాం ఆమోదం తెలిపినట్లు చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం

## - పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

## - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**సూర్య జూలపల్లి**

నియోజకవర్గంలోని పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు.మండలంలోని కోనరావు పేట గ్రామంలో శుక్రవారం నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ నిర్వహించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మొదటి విడుతగా మండలంలోని కోనరావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం జరిగిందని పెద్దపల్లి నియోజకవర్గంలో వచ్చే నాలుగేళ్లలో 14 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేదలకు ఇండ్లను, అలాగే వివిధ సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంజూరి కోసం బిల్లుల కోసం దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. కోనరావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 144 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా శుక్రవారం 16 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, కాంగ్రెస్ నాయకులు పుల్లూరి వేణు గోపాల్ రావు,లోక జలపతి రెడ్డి,బొజ్జ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహం, రాంగోపాల్ రెడ్డి,, కొమ్మ పోచాలు, మెతుకు కాంతయ్య,పొట్యాల శంకర్, బండి స్వామి,సిరికొండ కొమురయ్య, ఈర్ల స్వామి, గౌస్ పాషా, ఫకీర్ మహమ్మద్, మానుమండ్ల శ్రీనివాస్,గంగిపెల్లి చుక్కయ్య,రాజరామ్ రెడ్డి,అనంత రెడ్డి,సంజీవ్,తహసిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, ఎంపీఓ అనిల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, లబ్ధిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యార్థినికి ఇన్స్పైర్ అవార్డు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్స్పైర్ మనక్ పోటీలలో భాగంగా రోడ్డు ప్రమాదాల ముందస్తు నివారణ అనే అంశంపై చేసిన ప్రయోగానికి గాను పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కు




చెందిన 9 వ తరగతి విద్యార్థిని అమీమా తహ్రీం ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు అవార్డుకు ఎంపికైన విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్ తో పాటు రూ.10 వేలు నగదు బహుమతి సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో మరిన్ని ఆవిష్కరణలు చేయడానికి ప్రోత్సాహాన్ని అందిస్తున్న గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని రవినందన్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, గైడ్ టీచర్స్ సదానందం, శరణ్య, రజియుద్దీన్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# రక్తహీనత ఉన్న వారిని గుర్తించాలి

## - జిల్లా వైద్యాధికారి డా. అన్న ప్రసన్న కుమారి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి వాటిలో హిమోగ్లోబిన్ శాతం పెంచేలా మందులు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి వైద్య సిబ్బందికి సూచించారు.



కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో శుక్రవారం అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ఫార్మసిస్టులకు శిక్షణను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అన్న ప్రసన్న కుమారి నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి శరీరంలోని రక్తంలో హిమోగ్లోబిన్ శాతం ఉండవలసిన దానికంటే తక్కువగా ఉండడాన్ని అనీమియా అంటారన్నారు. హిమోగ్లోబిన్ శరీరంలోని మెదడు, ఇతర భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేస్తుందని అన్నారు. రక్తంలోని హిమోగ్లోబిన్ ప్రాణదాత అని, స్త్రీలలో సగటున 13 శాతం హిమోగ్లోబిన్ ఉండాలని తెలిపారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల పరిధిలో రక్తహీనత గల వారిని ఎలా అంచనా వేయాలని, ఇతర వివరాల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణిశ్రీ, సిహెచ్ఓ దయామని, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ శిక్షకులుగా పాల్గొన్నారు.

# 12న జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు హైదరాబాద్ లోని పేటీఎం సర్వీస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 12న బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేటిఎం సర్వీస్ సంస్థలో 30 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు.10వ తరగతి ఉత్తీర్ణత సాధించి 18 నుంచి 40 లోపు వయస్సు ఉన్న వారు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 12న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7013188805, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# మహిళలలు అన్ని రంగాల్లో రాణించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు విజయ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన సదానందం మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలపై ప్రశ్నించే విదంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

పెద్దపల్లి మహిళా పట్టణ కమిటీని పట్టణ కమిటీ కన్వీనర్ గా లక్ష్మి, మండల కన్వీనర్ గా పద్మ, 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆసల రమ, గౌరవ అధ్యక్షులు మడికొండ ఓదెమ్మ, శనిగర తిరుమల, రాజమ్మ, లక్ష్మి, విజయ, రజిని, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు మహిళాదినోత్సవ వేడుకలు

**సూర్య ధర్మారం**

ధర్మారం మండలం సాయంపేట ప్రాథమిక పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు శనివారం నాడు నిర్వహించారు ఈ సందర్భ ంగా పాఠశాల విద్యార్థులచేత వారి వారి తల్లులకు పాదపూజ చేయించి ఘనంగా సన్మానిం చడం జరిగింది.ముందుగా ప్రధానోపాధ్యా యులు జాడి శ్రీనివాస్ తల్లి జాడి మదునమ్మకు బొట్టు పెట్టి శాలువా కప్పి, పాదాల మీద పూలు చల్లి సాష్టాంగా పాదాలు మొక్కుతూ పాద పూజ చేశారు.తర్వాత వరుసగా పిల్లలందరి చేత వారి తల్లులకు పాదపూజ చేసి ఘనంగా సన్మానం చేయడ ం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ బద్దం లక్పతి రెడ్డి హాజరై మాట్లాడుతూ శాయంపేట పాఠశాలలో చదువుతోపాటు అన్ని నైతిక విలువల కార్యక్రమా లు నిర్వహించడం అభినందనీయమని, తల్లుల కుపాదపూజ కార్యక్రమం చెయడం హర్షనీయమని కొనియాడారు. ప్రధానోపాధ్యాయు లు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని మహిళలు ఎక్కడ గౌరవింప బడు తారో ఆప్రాంతం సుభిక్షంగా అభివృద్ధి చెందు తుందని విద్యార్థులు చిన్నప్పటినుండి మహిళలను తల్లిని చెల్లిని ఎలా గౌరవించాలో నేర్చుకోవాలనే ఉద్దేశంతో ఈరోజు తల్లులందరికీ పాదపూజ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. సహోపాధ్యాయులు కాట నర్సయ్య మాట్లాడుతూ ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో మగవారికి దీటుగా పనిచేస్తున్నారని వారిని ఎదగనివ్వాలని, అవకాశాలు ఇవ్వాలని ఈ కార్యక్రమం పిల్లలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి నరిగే ప్రమీల, SMCమాజీ చైర్మన్ బొడిగ నరసయ్య చిన్నప్పటినుండే తల్లిదండ్రులను గౌరవించే విధంగా సార్లు పాఠశాలలో మంచి సంస్కృతి సాంప్రదాయా విలువలు బోధిస్తున్నారని అభినందించారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయులకు తల్లులందరు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బద్ధం భాగ్యలక్ష్మి, తల్లులు కవిత లలిత అనూష సాయి కీర్తన మౌనిక స్వరూప తదితర ప్రమీల ఎల్లమ్మ అరుణ తార తల్లులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

